1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
బుధవారం | అక్టోబర్ 23.2024 | www.navatelangana.com

జిల్లా గ్రంథాలయానికి పుస్తకాల అందజేత

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్లగొండ జిల్లా కేంద్ర గ్రంథాలయానికి కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ తరపున మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి విలువైన పుస్తకాలు మంగళవారం అందజేశారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరు ద్యోగులకి జీకేకి సంబంధించిన పుస్తకాలు, గద్దర్ సమగ్ర సాహిత్యం గ్రంథాలయానికి అందజేసారు. కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ సీఈఓ యంవి. గోనారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ అబ్బగోని రమేష్, మార్కెట్ కమిటీ చైర్మెన్ జుకూరి రమేష్, గుమ్ముల మోహన్‌రెడ్డి, వంగూరి లక్ష్మయ్య, అసిస్టెంట్ లైబ్రేరియన్ కట్టా నాగయ్యతదితరులు పాల్గొన్నారు. గ్రంథాలయానికి పుస్తకాలు అందించినందుకు కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ చైర్మెన్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.బాలమ్మ కృతజ్ఞలు తెలిపారు. ఇటీవల విద్యార్థుల కోరిక మేరకు ఏసీలు, జీకే పుస్తకాలు, మిడ్డేమీల్స్ అందజేస్తున్నట్లు తెలిపారు.

హత్య కేసులో జీవిత ఖైదు, జరిమానా

నవతెలంగాణ-హాలియా

భూమి పంచాయతిని మనస్సులో పెట్టుకొని ఒకరిని హత్య చేసిన కేసులో నిందితునిపై నేరం రుజువు కావడంతో అనుముల మండలం, కొత్తపల్లి గ్రామానికి చెందిన అలుగుల చిన్న జంగారెడ్డికి జీవితఖైదు రూ.5వేలు జరిమానా విధించారు. నల్గొండ 5వఅధనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి సి.వేణు మంగళవారం తీర్పు నిచ్చారు. వివరాల్లోకి వెళితే 2018 జూన్ 12 న అనుముల మండలం, కొత్తపల్లి గ్రామానికి చెందిన బాదితుని భార్య అలుగుల కనకదుర్గ తన భర్త అలుగుల పెద్ద వెంకటరెడ్డి తమ పోలంలో చనిపోయి వున్నాడని తెలిసి పోలీసులకి పిర్యాదు చేసింది. అట్టి పిర్యాదు మేరకు అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ బి.సతీష్ నమోదు చేయగా కె.ధనుంజయ కేసు దర్యాప్తు చేసి చార్జ్‌షీట్ దాఖలు చేసారు. నిందితుడు హత్య చేసినట్టు నేరం రుజువు కావడంతో జీవిత ఖైదు శిక్ష మరియు 5 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ తరపున అడిషనల్ పిపి మనోహర్ రెడ్డి వాదించగా కోర్టు లైజన్ ఆఫీసర్ చెరుపల్లి సైదులు ప్రాసిక్యూషన్ కి సహకరించారు.

అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీతో అభివద్ధి కాదు.. విధ్వంసమే

- 365 ఎకరాలు కొని..70 ఎకరాలకే
- అంబుజాకు..నిబంధనలు వర్తించవా?
- బీఆర్ఎస్ పాపమే.. అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ
- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.
- కాలుష్యభరిత అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వ్యతిరేకంగా ప్రత్యక్ష పోరాటాలు
- సీఎంకు బహిరంగ లేఖ
- సీపీఐ(ఎం) భువనగిరి యాదాద్రి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్
- నేడు పర్యావరణ అనుమతుల కోసం ప్రజాభిప్రాయ సేకరణ

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



పరిశ్రమలు ఏర్పడితే ఉపాధి లభిస్తుందని, పరిశ్రమ ఏర్పాటు చేసిన ప్రాంతంలో అభివద్ధి పరుగులు పెడుతుందని అందరు భావిస్తారు. డ్రైపోర్టు-లాజిస్టిక్ పేరిట నిరుద్యోగులకు ఉద్యోగలు కల్పిస్తామని ఆశ చూపి రైతుల నుంచి రామన్నపేట మండల కేంద్రంలో 350 ఎకరాల భూములు కొనుగోలు చేసిన ఆదాని గ్రూప్ ప్లేట్ ఫిరాయించి జననివాసాల మధ్య అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం చేసేందుకు సన్నాహాలు చేస్తుంది. విషకోరలు చాచిన ఆధాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ మాకొద్దంటూ రామన్నపేట మండలంలో సబ్బండ జాతులు, మేధావులు, ఉద్యోగులు, రాజకీయపక్షాలు వ్యతిరేకస్వరాన్ని వినిపిస్తున్నాయి. మండలకేంద్రంలో ఫ్యాక్టరీ ఏర్పాటుకు వ్యతిరేకంగా పెద్ద పెద్ద బ్యానర్లు ఏర్పాటు చేశారు.నేడు రామన్నపేట మండల కేంద్రంలో పర్యావరణ అనుమతుల కోసం ప్రజాభిప్రాయ సేకరణ జరగనుంది. ఇప్పటికే ఈ ప్రాంతాన్ని విధ్వంసం సష్టించడానికి ఆదాని గ్రూప్ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అవతారంలో వస్తున్న పరిశ్రమకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఉద్యమం కొనసాగుతుంది. అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం వల్ల ఈ ప్రాంతం విధ్వంసానికి గురవుతుందని ఆ పార్టీ భువనగిరి యాదాద్రి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ బీఆర్ఎస్ ప్రభుత్వ పాపమని, ప్రజాపోరాటాల పక్షాన నిలబెడతామని, ఫ్యాక్టరీకి అనుమతులు ఇవ్వద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి దష్టికి తీసుకెళ్ళనునట్లు 'నవతెలంగాణ'తో పేర్కొన్నారు.

365 ఎకరాలు కొని..70 ఎకరాలకే

డ్రైపోర్టు-లాజిస్టిక్ పార్క్ పేరిట వంచించి అదానీ కంపెనీ రైతుల నుంచి 365 ఎకరాల పంట భూములను సేకరించింది.వాటికి సంబంధించిన రిజిస్ట్రేషన్లు ఇతరత్రా డాకుమెంటేషన్ను కూడా పూర్తిచేసింది. అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ 70 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు ఆ కంపెనీ హెచ్‌ఆర్ ప్రకాష్ నవతెలంగాణతో పేర్కొన్నారు ఇదిలా ఉంటే సెప్టెంబర్21వ తేదీన ఇచ్చిన పత్రికా ప్రకటనలో మాత్రం రామన్నపేట గ్రామంలో ఏర్పాటు చేసే అంబుజా సిమెంట్ విషయమై 65 ఎకరాలకు మాత్రమే పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ చేయనున్నట్టు పేర్కొంది. అంబుజా ఫ్యాక్టరీతో కాలుష్య ప్రభావితమయ్యే గ్రామాలు రామన్నపేట, చిట్యాల, నార్కట్‌పల్లి మండలాలతో పాటు రామన్నపేట, కొమ్మాయిగూడెం,సిరిపురం, పెద్దకాపర్తి, యెల్లంకి, బోగారం, నీరాముల, జనంపల్లి, ఇస్కిల్ల, దుబ్బాక, తుమ్మలగూడెం (ఇంద్రపాల నగరం), సర్నేనిగూడెం, ముని పంపుల, పల్లివాడ, లక్ష్మాపురం, ఎన్నారం, శివనేనిగూడెం, కక్కిరేణి, చిట్యాల, ఉత్తటూరు. ఉన్నాయి.

వ్యాధుల ప్రభావం ఇలా ..

ఆదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం వల్ల వాటి ద్వారా వెలువడే రేణువులు, విషవాయువులు, వెలువడం ద్వారా వాయు కాలుష్యం, జలకాలుష్యం, ధ్వని కాలుష్యం ఏర్పడుతుంది.తద్వారా సమస్త మానవాళికి కంటిచూపు, న్యుమోనియా వంటి సమస్యలతో పాటు గర్భస్రావాలు కూడా జరగొచ్చని చెప్తున్నారు.

రహదారుల విధ్వంసానికి నాంది

అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ నుంచి సిమెంట్ ఇతర రాష్ట్రాలకు తరలించాలంటే గ్రామాలమీదుగా పెద్దఎత్తున ట్రక్కుల రాకపోకలు సాగుతాయి. దీంతో పరిసర ప్రాంతాల రహదారులు అస్తవ్యస్తం కావడంతో పాటు దుమ్ము ధూళి లేవడంతో ఇండ్లు, మనుషులు, పశుపక్ష్యాదులు, చెట్లు, జలాశయాలు ఇలా ఒకటేమిటి గ్రామాలకు గ్రామాలే నామరూపాల్లేకుండా పోతాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అంబుజాకు నిబంధనలు వర్తించవా?

జనావాసాలకు కనీసం 3 కిలోమీటర్ల దూరంలో సిమెంట్ ఫ్యాక్టరీలు ఉండాలని ఫ్యాక్టరీల చట్టం, 1948లో స్పష్టమైన నిబంధనలు ఉన్నాయి. రామన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ, రామన్నపేటకు కేవలం 500 మీటర్ల దూరంలోనే అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఫ్యాక్టరీ ఏర్పాటులో నిబంధనలనుతుంగలో తొక్కారని, ఆదాని పరిశ్రమలకు నిబంధనలు వర్తించవని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ఇలా నిర్మాణం చేయడంపై పర్యావరణవేత్తలు మండిపడుతున్నారు.

అధికారులకు సమాచారం ఇవ్వలేదు

కంపెనీ హెచ్‌ఆర్‌పై తహసీల్దార్ లాల్ బహదూర్ మండిపాటు

ఆదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ రామన్నపేట మండలకేంద్రంలో ఎక్కడ ఏర్పాటు చేస్తున్నది. అధికారులకు ఇచ్చిన నివేదికలో పేర్కొనలేదని 350 ఎకరాలు స్థలంలో ఏ సర్వే నెంబర్‌లో ఎంత స్థలంలో ఏర్పాటు చేస్తున్న విషయాన్ని తమకే తెలియదని రామన్నపేట తహసీల్దార్ మంగళవారం అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం జరగబోయే ప్రజాభిప్రాయ సేకరణ స్థలాన్ని పరిశీలించారు.అంబుజా కంపెనీ ప్రతినిధి హెచ్‌ఆర్ ప్రకాశ్‌పై తహసీల్దార్ మండిపడ్డారు.

బీఆర్ఎస్ పాపమే.. అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



రామన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు జరుగుతున్న ఆదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ బిఆర్ఎస్ ప్రభుత్వ పాపమేనని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. అంబుజా ఫ్యాక్టరీ ప్రజాభిప్రాయక సేకరణ నేడు జరుగుతున్న తరుణంలో ఆయన.నవ తెలంగాణతో మాట్లాడుతూ ప్రజా పోరాటాలకే తమ మద్దతు ఉంటుందని. కాలుష్య కొరలతో ఏర్పాటు జరుగుతున్న అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దష్టికి తీసుకెళ్తానని ఆయన పేర్కొన్నారు.

కాలుష్య భరిత అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వ్యతిరేకంగా ప్రత్యక్ష పోరాటాలు, సీఎంకు బహిరంగ లేఖ

సీపీఐ(ఎం) భువనగిరి యాదాద్రి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్



80వేల ఎకరాల్లో పంట పొలాలకు నష్టం కలిగిస్తూ, సమస్త మానవాళికి, పశు పక్ష్యాదులు, చెట్లు,జలాశయాలకు ముప్పు కలిగించే కాలుష్య భరిత అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) ప్రత్యక్ష పోరాటాలు కొనసాగిస్తుంది. ఇప్పటికే సబ్బండవర్గాలతో సమావేశాలు, అన్ని రాజకీయ పక్షాలతో రౌండ్ టేబుల్ సమావేశం, మానవహారంతో నిరసన వ్యక్తం చేసాం. కలెక్టర్‌కు, పర్యావరణ పరిరక్షణ కోసం, చర్యలు తీసుకోవాలని వినతి త్రాలు సమర్పించాం.సీఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశా.నేడు జరిగే ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టొద్దని తమ అభిప్రాయాన్ని వెల్లడిస్తాం.

అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీతో హాని ఏముండదు

కంపెనీ ప్రతినిధి హెచ్‌ఆర్ ప్రకాష్

రామన్నపేట మండలకేంద్రంలో ఏర్పాటు చేస్తున్న అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీతో పర్యావరణానికి, మానవాళికి ఎలాంటి హాని ఉండదని, 20ఏండ్ల కింద ఏర్పాటు జరిగిన సిమెంట్ ఫ్యాక్టరీల ద్వారా పర్యావరణానికి ముప్పు ఉంది.ప్రస్తుతం నూతన టెక్నాలజీతో ఏర్పాటు జరుగుతున్న ఈ పరిశ్రమ వల్ల ఎవరికి హాని జరగదని 'నవతెలంగాణ'తో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ప్రతినిధి హెచ్‌ఆర్ ప్రకాష్ పేర్కొన్నారు.

రైతులకు నష్టపరిహారం అందివ్వాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-వేములపల్లి



గాలివానకు వరి పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందివాలని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని శెట్టిపాలెం సమీపంలో గాలివానకి నేలవాలిన వరి పంటలను పరిశీలించి మాట్లాడారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి సాగుచేసిన పంట చేతికందే దశలో నేలవాలిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల వరి పంట కుళ్ళిపోయి ధాన్యం చెడిపో యిందన్నారు. సగానికి పైగా దెబ్బతినడంతో దిగుబడి తగ్గి రైతులు నష్టపోయారన్నారు. పెట్టిన పెట్టుబడులు వస్తాయో లేదో అని రైతులు ఆందోళన చెందుతున్నరన్నారు. వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు దెబ్బతిన్న వరి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. దెబ్బతిన్న వరి ధాన్యాన్ని మిల్లర్లు ఎలాంటి పేచి పెట్టకుండా కొనుగోలు చేయాలన్నారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు 30 వేల రూపాయల నష్టపరిహారం అంది ఇవ్వాలని డిమాండ్ చేశారు. విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు సిపిఎం మండల కార్యదర్శిలు పాదూరు శశిధర్ రెడ్డి, రొండి శ్రీనివాస్ రైతు సంఘం నాయకులు పాల్వాయి రామ్ రెడ్డి, మాలోత్ వినోద్, కందుల నాగిరెడ్డి, మద్దిరాల సత్యనారాయణ రెడ్డి, కోడి రెక్క వెంకన్న, రెమిడాల బిక్షం, శీలం చిన్న సైదులు, ఎల్లయ్య నరసింహారావు, సైదులు, సత్యనారాయణ, రాధిక ,సుకన్య, మట్టయ్య పాల్గొన్నారు.

24న గట్టుప్పల్ మండల ప్రథమ సీపీఐ(ఎం) మహాసభలు

నవతెలంగాణ-చండూరు



ఈనెల 24 న గట్టుప్పల్‌లో జరిగే సీపీఐ(ఎం) మండల ప్రథమ మహా సభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం పిలుపునిచ్చారు. ఈ మహాసభకు ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మి ర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య హాజరు కానునట్లు తెలిపారు. పార్టీ నేతలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజ యంతం చేయాలని పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీ ఐ(ఎం) గట్టుప్పల్ టౌన్ కార్య దర్శులు కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం, మండల కమిటీ సభ్యులు కక్కునూరు నగేష్, నాయకులు బుచ్చిరెడ్డి ఖమ్మం చిన్న యాదయ్య నల్లవెల్లి భిక్షం,ముసుకు బుచ్చిరెడ్డి,కర్నాటి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పీఆర్సీ బిల్లులను విడుదల చేయాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



పెండింగ్‌లో ఉన్నటువంటి డి.ఏ పిఆర్సి బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు ధర్మగ్రహ దీక్ష పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు డి.ఏ పిఆర్సి బిల్లులు పెండింగ్లో ఉండడంతో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం అట్టి బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఆర్. నాగేశ్వరరావు నాయక్, ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కట్టబోయిన శ్రీనివా స్యాదవ్, తపస్, కొరిమి సైదులు కొండమల్లేపల్లి శాఖ అధ్యక్ష కార్యదర్శులు బద్దెల అంజయ్య ,గోరటి అంజనేయులు, మహిళా ఉపాధ్యక్షులు దండు సరస్వతి, సాంస్కృతిక ,శ్రీధర్, జనార్ధన్ రెడ్డి, శివా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ల ఆధారంగానే భూమి కొనుగోలు

- రాజకీయ దురుద్దేశం తోనే విష ప్రచారం
- మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్
- నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-మిర్యాలగూడ



డాక్యుమెంట్ల ఆధారంగానే పట్టణంలోని సాగర్ రోడ్డులో 992 సర్వే నెంబర్లో 1540 గజాల స్థలాన్ని కొనుగోలు చేశామని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్ తెలిపారు. కావాలనే కొందరు రాజకీయ దురుద్దేశంతో తమ స్థలం కొనుగోలుపై విష ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. మంగళవారం నవతెలంగాణ పత్రికలో రాజకీయ రివెంజ్ అనే శీర్షికతో వచ్చిన కథనానికి ఆయన స్పందించారు. తన స్వగృహంలో విలేకరులసమావేశంలో మాట్లాడారు. 1990లో దాచిరెడ్డి రుక్మిణి దేవి వీలునామ ప్రకారం వాళ్ల వారసులైన కుందూరు హర్షవర్ధన్‌రెడ్డి, విజయలక్ష్మి, రాణి రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, విక్రంరెడ్డిల ద్వారా 2019లో 9 మంది భాగస్వామ్యం తో ఆ స్థలాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. 1977-78 సంవత్సరంలో 992 సర్వే నెంబర్లో మొత్తం 8.30 ఎకరాలకు పహానిలో ఆబాది ఉందని మున్సిపల్ అధికారులు కేవలం 1540 గజాలకు మాత్రమే నోటీసు ఇచ్చారని తెలిపారు. కొందరు వాళ్ళు చేస్తున్న తప్పులను తప్పిపుచ్చుకునేందుకు ప్రజల దృష్టి మళ్లించేందుకు ఈ విషయాన్ని తెరపైకి తీసుకొచ్చారని తెలిపారు. భూమి కబ్జా చేసిన విషయం అవాస్తవ అన్నారు. ఈ సమావేశంలో మన్నెం లింగారెడ్డి, సైదిరెడ్డి, గోవింద్ రెడ్డి, మలగం రమేష్, సత్యం తదితరులు ఉన్నారు.

కాటన్ ఇండస్ట్రీలో ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణంలోని శ్రీ వెంకటకృష్ణ కాటన్ ఇండస్ట్రీని నల్లగొండ రెవెన్యూ డివిజనల్ అధికారి వి.శ్రీదేవి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.రైతులు ప్రభుత్వం నిర్దేశించిన ధర క్వింటాలుకు రూ.7500లు పొందాలని, మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జమీరుద్దీన్, సీసీఐ ప్రణవ్, కిషన్, బహదూర్, మార్కెట్ ఇన్‌చార్జి, రైతులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకేంద్రాలను ప్రారంభించాలి

- గణకులను, పర్యవేక్షకులను తక్షణమే గుర్తించాలి
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి
- కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



జిల్లాలో ప్రతిపాదించిన అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు తక్షణమే ప్రారంభించాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన వివిధ అంశాలపై జిల్లా, మండల స్థాయి అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వానకాలం ధాన్యం కొనుగోలుకు జిల్లాలో 375 కేంద్రాలు ప్రారంభించేందుకు ప్రతిపాదించడం జరిగిందని, వాటన్నింటిని బుధవారం సాయంత్రంలోగా ప్రారంభించాలన్నారు. 17శాతం లోపు తేమ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, అన్ని కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్లు, తూకం కొలచే యంత్రాలు,తేమయంత్రాలు,ఇతర అన్ని సౌకర్యాలు ఉండాలని, వర్షానికి ధాన్యం తడవకుండా చూసుకోవాలని పునరుద్ఘాటించారు.ఆర్డీవోలు, తహసీల్దార్లు వారిపరిధిలోని పత్తి కొనుగోలుకేంద్రాలను తక్షణమే తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అంతేగాక ఆయా ప్రాంతాలలో పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైన విషయాన్ని మీడియా ద్వారా రైతులకు తెలియజేయాలని చెప్పారు. ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర రూ.7521 మించి ప్రయివేట్ కొనుగోలు కేంద్రాలలో ధర వస్తున్నట్లయితేనే రైతులు అక్కడ అమ్ముకోవచ్చని, మద్దతు ధర కంటే తక్కువగా ఎవరు అమ్మాల్సిన అవసరం లేదన్నారు.అందువల్ల పత్తి రైతులు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలకే పత్తిని తీసుకురావాలని కోరారు. గణకులను, పర్యవేక్షకులను తక్షణమే గుర్తించాలి, సామాజిక, ఆర్థిక గణనలో భాగంగా గణకులను, పర్యవేక్షకులను తక్షణమే గుర్తించాలని, అన్ని శాఖల నుండి అధికారి స్థాయి ఉద్యోగులను సూపర్వైజర్లుగా, ఇతర ఉద్యోగులను గణకులుగా తీసుకోవాలని, ఉపాధ్యాయులను సోషియ ఎకనామిక్ సర్వే విధులకు తీసుకోవద్దన్నారు.కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా అన్ని స్థాయిల్లో పరిష్కరించి లబ్దిదారులకు చెక్కులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ- 2025 ముందస్తు కార్యక్రమాలలో భాగంగా ఈ నెల 29న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నందున పెండింగ్‌లో ఉన్న 6,7,8 ఫారాలను వెంటనే పరిష్కరించాలని, జిల్లాలో సుమారు 14 వేల వరకు వివిధ ఫారాలు పెండింగ్ లో ఉన్నాయని ,ఈనెల 26 లోగా వాటిని పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 26 లోపు అర్హులైన ప్రయివేట్, ప్రభుత్వ టీచర్లందరూ ఆన్‌లైన్ ద్వారా ఫారం-19 లో దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయమై డీఈఓ, ఎంఈవోలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం ఆర్డీవోలు, తహసిల్దారులు దరఖాస్తులపై విచారణ నిర్వహించి వాటిని పరిష్కరించాలని చెప్పారు. ఎల్ఆర్ఎస్ లో భాగంగా పట్టణ ప్రాంతాలలో ఈ శనివారం లోపు దరఖాస్తులన్నింటిని పరిష్కరించాలని, అలాగే గ్రామీణ ప్రాంతాలలో సైతం ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలన్నారు ఈ నెల 31 నాటికి మొత్తం దరఖాస్తులు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ.పూర్ణచంద్ర, సంబంధిత జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఈఓలు పాల్గొన్నారు.

రైతులు మద్దతు ధర పొందాలి

- ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాలకు రైతులు వరి ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్కు 2320 రూపాయలు పొందాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునయక్ అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని చిన్న అడిసర్లపల్లి గ్రామ సమీపంలో ఏర్పాటు చేసినటువంటి ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి మాట ప్రకారం వరి ధాన్యం పండించిన రైతులకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సన్న రకం, దొడ్డు రకం వడ్లను సహితం కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయని మాధవరెడ్డి, కోఆప్షన్ సభ్యులు సిరాజ్ ఖాన్, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరు వేమన్ రెడ్డి, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, ఎంపీడీవో బాలరాజు రెడ్డి, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా సహకార సంఘం అధ్యక్షులు ఎం. పత్యా నాయక్, సుమానందు డి టి సిఎస్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు గడ్డం శ్రీరాములు, రాకేష్ నాయక్, కొర్ర రాము, లాలూ నాయక్, జగన్ నాయక్ ,మంగ్య నాయక్, సీఈఓ పళ్ళ తిరుపతిరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి: వరి రైతులు దళారుల చేతిలో మోసపోకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని అంగడి పేట ఎక్స్ రోడ్డు వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తేర మణిపాల్ రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వీరబోయిన యల్లయ్య యాదవ్,మాజీ ఎంపీపీతేర సత్యనారాయణ రెడ్డి,కార్యనిర్వాహక అధ్యక్షుడు నేరమటి సతీష్ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వ్యవసాయ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఆవిష్కరణల వైపు విద్యార్థులు ముందుకు సాగాలి

- ఉప కులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



జ్ఞానతృష్ణతో నిత్య నూతన ఉత్తేజంతో ఆవిష్కరణల వైపు విద్యార్థులు ముందుకు సాగాలని ఉపకులపతి ఆచార్య ఖాజాఅల్తాఫ్ హుస్సేన్. పేర్కొన్నారు. మంగళవారం మహాత్మాగాంధీ విశ్వవి ద్యాలయంలో సైన్స్ కళాశాల వేదికగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర ప్రేమ్‌సాగర్ అధ్యక్షతన జరిగిన జాతీయ సైన్స్ దినోత్సవం, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ హైదరాబాద్, డిప్యూటీ డైరెక్టర్ డా చల్లా సురేష్‌లు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉపకు లపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ నిత్యవి ద్యార్థులై, సవాళ్లను స్వీకరిస్తూ ఉత్తేజంగా ఆవిష్క రణల ద్వారా సవాళ్ల పరిష్కారానికి విద్యార్థులు ముందుకు నడవాలన్నారు. నూతన ఆవిష్కరణలకు అధ్యయనం, పరిశీలన, స్పృహ అవసరం అన్నారు. అనంతరం ముఖ్య అతిథి డా చెల్లా సురేష్ మాట్లాడుతూ నేడు మారుతున్న ఆహారపు అలవాట్లు, పని విధానం, సామాజ పోకడలు అనేక జీవ క్రియ రుగ్మతలకు ప్రధాన కారణంగా పరిశోధనలు వివరిస్తున్నట్లు తెలిపారు. ఈ రుగ్మతలకు సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఆంటాక్సిడెంట్స్ విటమిన్స్ మరియు ప్రోబయోటిక్స్ పై అధ్యయనాల అవసరాన్ని విద్యార్థులకు వివరించారు.గృహాలలో భిన్న రంగుల కొరకు సింథటిక్ పెయింట్స్ వినియోగం వల్ల ప్రజలు సహజంగా తెలియకుండానే లెడ్ ప్రపంచంలో నివసిస్తున్నట్టేనన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సుస్థిర మానవ అభివృద్ధికి పరిశోధనలు సాగాలన్నారు.

'కబ్జాకు గురైన భూములను స్వాధీనం చేసుకోవాలి'



నవతెలంగాణ-మిర్యాలగూడ

గత ప్రభుత్వ కాలంలో ప్రభుత్వ భూములను కబ్జాలు చేసి వాటిలో రియల్ ఎస్టేట్ పేరుతో వెంచర్లు వేసినటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దామరచర్ల మండలం దిలావర్పూర్ ఎంపీటీసీ బెజ్జం సాయి మంగళవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణకు వినతి పత్రాన్ని అందించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో మిర్యాలగూడ మండలం తో పాటు పలు మండలాల్లో ప్రభుత్వ భూములను ఆక్రమించి అప్పటి అధికారుల సహకారంతో గత ప్రభుత్వంలోని కొంతమంది వ్యక్తులు ప్రభుత్వ భూముల వెంబడి వెంచర్లు వేసి క్రమంగా వాటిని ఆక్రమించుకున్నారని తెలిపారు. మిర్యాలగూడలోని ఇందిరమ్మ కాలనీతోపాటు, అవంతిపురం వద్ద గల ప్రభుత్వ భూములు అదేవిధంగా దామరచర్ల మండలంలోని వందలాది ఎకరాలు ఆక్రమణంలోకి గురయ్యారు. వెంటనే క్షేత్రస్థాయిలో అధికారులు తగు విచారణ చేసి ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా, ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరినట్లు ఆయన తెలిపారు.

ఫర్టిలైజర్ షాప్ ఎదుట రైతుల ధర్నా

- నకిలీ పురుగుల మందులు అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

నవతెలంగాణ-మిర్యాలగూడ



నకిలీ పురుగుల మందులు అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు ఫర్టిలైజర్ షాప్ ఎదుట ఆందోళనకు దిగారు. దామచర్ల మండలం దిలావూరు శివారులో మూడు ఎకరాల వ్యవసాయ భూమిలో దోమ, ఆకు చుట్టు, పొట్టు కుల్లుడు వైరస్ సోకాయని పట్టణంలోని సాగర్ రోడ్‌లో ఉన్న హనుమాన్ ఫర్టిలైజర్ షాపును ఆశ్రయించగా సుమారు 15 వేల విలువచేసే పురుగుల మందులను ఇచ్చారని దానిని తీసుకెళ్లి పొలానికి పిచికారి చేస్తే వరి పంట మరింత నష్టం వాటిలిందని చెప్పారు. షాపు యజమానిని నిలదీయగా తప్పు జరిగిందని మరో మందులను ఇచ్చారని దానిని తీసుకెళ్లి పంటలకు పిచికారి చేస్తే పంట మొత్తం ఎర్రగాబారి పూర్తిగా నాశనం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై షాప్ యజమాని శ్రీనివాసును సంప్రదించగా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నాడని ఆరోపించారు. తన పొలం నష్టం జరగడానికి కారణమైన నకిలీ పురుగుల మందులు ఇచ్చిన ఫర్టిలైజర్ షాప్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై ఏవో సైదా నాయక్‌ను వివరణ కోరగా ఫిర్యాదు అందిందని విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
బుధవారం | అక్టోబర్ 23, 2024 | www.navatelangana.com

కండ్లు లేకున్నా.. పట్టుదల వీడలే



నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

కండ్లు లేకున్నా కలత చెందకుండా పట్టుదలతో చదివి ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో ప్రభుత్వ ఉద్యోగం సాధించి ఉపాధ్యాయునిగా ఎంపికైన ఆత్మకూరు ఎస్ మండలం భజన తండాకు చెందిన అంధుడైన జాటోత్ భిక్షంను భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గూగుల్ శేఖర్ రెడ్డి తో కలిసి జాటోత్ బిక్షం నివాసానికి వెళ్లి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నూతన జిల్లా అధ్యక్షుడు గోగుల శేఖర్ రెడ్డి సన్మాన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య ,బాబు, సంఘం జిల్లా నాయకులు మంచాల వెంకన్న, సంఘం ఆత్మకూరు మండల నాయకులు ఆరూరి బాబు సంఘం జిల్లా నాయకులు మున్న మధు యాదవ్, తెలంగాణ జన సమితి రైతు విభాగం జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి ,సీనియర్ అంధ ప్రభుత్వ ఉపాధ్యాయుడు సోమయ్య, కందగట్ల గ్రామ నాయకులు నేరేళ్ల సోమయ్య పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలని నల్లబ్యాడ్జీలతో నిరసన

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)



డీఏ, పీఆర్సీ పెండింగ్ బిల్లులు చెల్లించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్ష తొలి దశలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏపూరులో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆత్మకూరు మండలశాఖ పాఠశాల స్థాయిలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయులు నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాసిత్, జూలకంటి వెంకట్ రెడ్డి, పబ్బతి వెంకటేశ్వర్లు, వెంకటేష్, నగేష్ వేణు,నాగేందర్, రమణ, విజయ, పుష్పలీల, పద్మ, సూర్య కళ, మోహన్, రవికుమార్ పాల్గొన్నారు.

జమిలీ ప్రతిపాదనను వ్యతిరేకించండి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి**

నవతెలంగాణ-సూర్యాపేట



పార్లమెంట్, రాష్ట్ర శాసనసభలు, స్థానిక సంస్థలకు ఏకకాలంలో జమిలీ ఎన్నికలు జరగాలన్న రాంనాథ్ కోవింద్ కమిటీ సిఫారసులను వెంటనే ఉపసంహరించు కోవాలని, ఆ నిర్ణయాన్ని ప్రజలు వ్యతిరేకించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో జమిలీ ఎన్నికలను వ్యతిరేకించండి అని కోరుతూ జిల్లాకమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాన్ని ఆయన విడుదల చేసి మాట్లాడారు. జమిలి ఎన్నికల వలన డబ్బు చాలా ఆదా అవుతుందని, పదేపదే ఎన్నికల వలన అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని అర్థం పర్థం లేని వాదనను బీజేపీ చేస్తుందన్నారు. జమిలీ ఎన్నికల నమూనాను అమలు జరిపితే రాజ్యాంగం రెండు మౌలిక పునాదులైన ప్రజాస్వామ్యం, సమైక్య విధానాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం మౌలిక నిర్మాణాన్ని మార్చే అధికారం పార్లమెంటుకు లేదని కేశవ నంద భారతి కేసులో సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందన్నారు. పార్లమెంట్ ఎన్నికలతో పాటు రాష్ట్ర శాసనసభల ఎన్నికలు కూడా ఒకేసారి నిర్వహించడం అంటే అది కొన్ని శాసనసభల కాలపరిమితి ఉదయించేందుకు దారితీస్తుందన్నారు. ఒక రాష్ట్ర ప్రభుత్వం పడిపోయి శాసనసభ రద్దు చేయాల్సి వస్తే మిగతా కాలానికి మాత్రమే మధ్యంతర ఎన్నిక నిర్వహించ బడుతుందని పేర్కొన్నారు. జమిలి ఎన్నికల ప్రతిపాదనలపై కోవింద్ సిఫారసుల వలన ఈ హక్కు ఉల్లంఘన కు గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.2029 నుంచి ఒకే దేశం- ఒకే ఎన్నిక విధానాన్ని ఎన్డీఏ ప్రభుత్వం కేంద్ర క్యాబినెట్ లో ప్రవేశపెట్టడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలన్నీ జమిలి ఎన్నికల పద్ధతి అనుకూలం కాదని చెప్తున్న బిజెపి ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. గత సంవత్సరం 10 రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగాయని, వీటికి 2028 మళ్లీ ఎన్నికలు జరగవలసి ఉందన్నారు. అప్పుడే ఏర్పడిన ప్రభుత్వాలు ఒక సంవత్సరం లేదా అంతకంటే తక్కువ సమయం మాత్రమే అధికారంలో ఉంటాయన్నారు. హిమాచల ప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర, కర్ణాటక, తెలంగాణ, మిజోరాం, మధ్యప్రదేశ్, చత్తీస్ గడ్, రాజస్థాన్ రాష్ట్రాలలో పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయాన్ని మార్చుకొని మెజార్టీ ప్రజల, రాజకీయ పార్టీల నిర్ణయాన్ని గౌరవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు యాక లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, ధనియాకుల శ్రీకాంత్, వీరబోయిన రవి, మేకన బోయినశేఖర్, చిన్నపంగా నరసయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, నాయకులు మామిడి సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షాన నిత్యం పోరాటం



- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లునాగార్జున రెడ్డి**

నవతెలంగాణ-నేరేడుచర్ల

పేద ప్రజల పక్షాన నిత్యం పోరాటం చేసే పార్టీ సీపీఐ(ఎం) అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. మంగళవారం నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో జరిగిన పార్టీ నేరేడుచర్ల పట్టణ 8వ మహాసభకు హాజరై మాట్లాడారు. సీపీఐ(ఎం) పేదల, రైతుల పక్షాన ఎన్నో ప్రజా పోరాటాలు, ఉద్యమాలు చేసిందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పెట్టుబడి దారుల కోసమే పనిచేస్తుందని, మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాల రాసిందని విమర్శించారు. జమిలి ఎన్నికలు రాజ్యాంగ విరుద్ధమని, సమైక్య స్ఫూర్తికి వ్యతిరేకమని జమిలి ఎన్నికల విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. గత మూడు సంవత్సరాల నుండి సిపిఎం పార్టీ నిర్మాణం, ప్రజా పునాది, విస్తరణ, లోపాలపై చర్చించుకొని రానున్న మూడు సంవత్సరాల కాలంలో భవిష్యత్ ఉద్యమ నిర్మాణ కర్తవ్యాలు తీసుకొని నూతన నాయకత్వంతో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని ప్రజలంత మద్దతు తెలపాలని అన్నారు. అంతకుముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించి పార్టీ ప్రతాకాన్ని మొగిలిచర్ల రుద్రమ్మ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మహాసభకు అధ్యక్ష వర్గంగా కొండపల్లి వరలక్ష్మి, సట్టు. శ్రీను వ్యవహరించగా, పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల. నగేష్ నిర్మాణ నివేదికను ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు, నాగారపు పాండు జిల్లా కమిటీ సభ్యులు కందగట్ల అనంత ప్రకాష్, ఎస్కే యాకూబ్, పల్లె వెంకటరెడ్డి, వట్టెపు సైదులు, దుగ్గి బ్రహ్మం, సిరికొండ శ్రీను, మర్రి నాగేశ్వరరావు, సట్టు. వెంకన్న, పాతూరి శ్రీనివాసరావు, నీలా రామ్మూర్తి, వెంకటేశ్వర్లు, వెంకన్న పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-నూతనకల్

హెచ్ఐవి, ఎయిడ్స్ సుఖ వ్యాధుల ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్య అధికారిని డాక్టర్ అశ్రీత రెడ్డి మండల ప్రజలకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాట్లాడుతూ జిజిఏ, ఐసిటిసి, సంపూర్ణ సురక్ష కేంద్రం సహకారంతో హెచ్ఐవి, ఎయిడ్స్, సుఖ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహనతో పాటు ఉచిత రక్త పరీక్షలు నిర్వహించిన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి నివారణకు మార్గాలు తెలియజేయునన్నట్లు తెలిపారు రక్త పరీక్షలు ,వ్యాధి నిర్ధారణ అయిన విషయాన్ని గోప్యంగా ఉంచనున్నట్లు తెలిపారు. హెచ్ఐవి పట్ల ఎటువంటి సందేహాలు అనుమానాలు ఉన్న జాతీయ హెల్ప్ లైన్ 1097 కు ఫోన్ చేసి సమస్యను నివృత్తి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ నరేష్ ఉపేందర్ మెడికల్ సిహెచ్ఓ ఎల్ చరణ్ నాయక్ డాక్టర్ అనిత ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మండల కార్యదర్శికి పరామర్శ



నవతెలంగాణ-పెన్‌పహాడ్

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణను లివర్ ఇన్ఫెక్షన్‌తో సూర్యాపేట పట్టణంలోని లావణ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆయనను ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణ త్వరగా కోలుకుని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని అన్నారు. పరామర్శించిన వారిలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, చినపంగి నర్సయ్య, ధనియాకుల శ్రీకాంత్, మేకలబోయిన శేఖర్, టిడబ్లుజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఐతబోయిన రాంబాబు, గ్రామ కార్యదర్శి బుచ్చిరాములు, నాయకులు జానయ్య, మధు, గురుస్వామి పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ పట్టణ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీని మంగళవారం పట్టణంలోని ఆ సంఘ కార్యాలయంలో సంఘ పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షుడిగా ఆలేటి గోపి, ఉపాధ్యక్షులుగా పిన్నెల్లి మురళి, వినకొల్లు శ్రీను, ప్రధాన కార్యదర్శిగా సన్నాయిల వీరబాబు గౌరవ అధ్యక్షులుగా గుడిమల్ల శ్రీహరి లను ఎన్నుకున్నారు.రెండు సంవత్సరాల పాటు నూతనంగా ఎన్నికైన కార్యవర్గం కొనసాగుతుందని నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తూ అందరూ ఐక్యంగా ఉంటూ సంఘాన్ని బలోపేతం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు సురభి నరసయ్య, ఆలేటి సత్యనారాయణ, తాడేపల్లి గోవిందరావు, పాలూరి సత్యనారాయణ, ఆలేటి చిన్న సత్యనారాయణ ఆలేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

'రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలి'

నవతెలంగాణ-నాగారం

రైతులు ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని స్థానిక ఎమ్మార్వో బ్రహ్మయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నర్సింహులగూడెం గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ప్రభుత్వం ఎ-గ్రేడ్ ధాన్యానికి రూ.2,320, బి-గ్రేడ్ ధాన్యానికి రూ.2,300 చొప్పున మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. రైతులు 17శాతంలోపు తేమ ఉన్న ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపీ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో కృష్ణ కాంత్ నాగారం మండల ఆగ్రో గ్రామీణ మేనేజింగ్ డైరెక్టర్ కోడి కంటి వెంకన్న కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిత్తలూరు ఎల్లయ్య రైతులు లింగాల నరసయ్య రమేష్ పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి !

నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని నల్లబండ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గణపవరం గ్రామానికి చెందిన భూక్య శ్రీను(45) గత 15 సంవత్సరాల నుండి మార్బుల్ పాలిష్ వర్క్ చేస్తూ జీవిస్తున్నాడు. సోమవారం నల్లబండగూడెం గ్రామంలో సైదులు కొత్త ఇంటిలో మార్బుల్ బండలు మిషన్‌తో పాలిషింగ్ పనిచేస్తున్నాడు. సైదులు కుటుంబ సభ్యులు ఫంక్షన్ ఉండటం వలన భూక్య శ్రీనును ఇంటిలోనే పనిచేయమని చెప్పి వెళ్ళిపోయారు. సాయంత్రం సుమారు 05:30 గంటల సమయంలో సైదులు వచ్చి చూడగానే భూక్య శ్రీను మృతి చెంది ఉన్నాడు. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. భూక్య శ్రీను మరణవార్త విన్న బంధువులు నల్లబండగూడెం గ్రామానికి చేరుకున్నారు. పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. దీంతో పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇంటి ఓనర్ సైదులు కుటుంబ సభ్యులు ఉండి ఉంటే కొంతవరకైనా మృతుడు భూక్య శ్రీను ప్రమాదం నుండి బయటపడి ఉండేవాడని పలువురు తెలిపారు. మృతుడి భార్య భూక్య సోనీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-నూతనకల్

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని మెటర్నల్ న్యూట్రిషన్ ప్రోగ్రాం జిల్లా ఆఫీసర్ డాక్టర్ అనిత హెచ్చరించారు మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు రికార్డులను పరిశీలించే సంతృప్తి వ్యక్తం చేశారు. ఆరోగ్య కేంద్రంలో గతంలో ప్రసూతి ఎక్కువ సంఖ్యలో జరిగేదని వైద్యాధికారి సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రసూతి సంఖ్య గణనీయంగా తగ్గిందని అన్నారు ప్రసూతి సంఖ్య పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆశ్రిత, చరణ్ వీరయ్య, శ్రీదేవి, చిన్ని, మౌనిక పాల్గొన్నారు.

ప్రతినెలా వేతనాలు మంజూరు చేయాలి

- **ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు**

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లాలో ఎలక్ట్రికల్ స్టోర్ హమాలీ కార్మికులకు ప్రతినెలా వేతనాలు మంజూరు చేయాలని ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఎలక్ట్రికల్ స్టోర్‌లో ఇన్‌చార్జి సత్యనారాయణకి విన్నతి పత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికుల స్థితి గతులపై సర్వే జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎలక్ట్రికల్ స్టోర్‌లో పని చేస్తున్న హమాలీ కార్మికులకు రోజువారీగా రావాల్సిన కూలీ నెల కొకసారి ఇస్తున్నారని ఇప్పటికీ ఏడు నెలలు దాటినా కూడ బిల్లులు రావడం లేదన్నారు.పని వత్తిడి వున్నా కానీ వేతన సవరణ రెండు సంవత్సరాల కొకసారి వేతన ఒప్పందం అమలు చేయడం లేదన్నారు.పీఫ్, ఈఎస్ఐ అమలు చేసి రాష్ట్ర వ్యాప్తంగా స్టోర్ రూం హమాలీలకు ఇస్తున్న మాదిరిగానే గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు.ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, డ్రెస్ కోడ్ ఇవ్వాలని, నాల్గవ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పేర్కొన్నారు. అధికారుల వేధింపులు ఆపాలని వారు డిమాండ్ చేశారు.లేకుంటే హమాలీ కార్మికులతో కలిసి పోరాటం చేయాల్సి వస్తుందన్నారు.

కాపర్ వైర్ దొంగల ముఠా అరెస్ట్



రూ.3.60 లక్షల విలువ చేసే వైర్ స్వాధీనం

నవతెలంగాణ-మునగాల

గత కొంత కాలంగా కాపర్ వైర్ అపహరణకు పాల్పడుతున్న దొంగల ముఠాను మునగాల పోలీసులు పట్టుకున్నారు. కేసుకు సంబం దించిన వివరాలను మంగళవారం ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. మొద్దుల చెరువు సమీపంలో 65వ జాతీయ రహ దారిపై వాహనాలను తనిఖీ చే స్తుండగా ఆ సమయంలో ఈ ము ఠా పట్టుబడినట్లు చెప్పారు. రెండు బైక్‌లపై వెళ్ళుతున్న ఐదు గురి అనుమానంతో అదుపులోకి తీసుకోని విచారించగా కాపర్ వైర్ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు అంగీకరించారని తెలిపారు. మండలంలోని బరాఖత్ గూడెం ఆర్ 9ఎత్తి పోతుల పథకం, అలాగే కలకోవ రైతు రక్షణ కమిటి ఎత్తి పోతుల పథకం ట్రాన్స్ఫార్మర్‌లో వైరును దొంగిలించి నట్లు ఒ ప్పుకున్నారని ఎస్ఐ చెప్పారు. ఇంకా వీరు నడిగూడెం, మిర్యాల గూడెం, వేములపల్లి, త్రిపురారం ,ఖమ్మం జిల్లా నేలకొండపల్లి లో కాపర్ వైర్ దొంగతనాలు చేస్తున్న ట్లు తెలిపారు.2023నుంచి వీరిపై 5కేసులు వున్నట్లు చెప్పారు.వీరి నుంచి 3.60లక్షల విలువ చేసే వై ర్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నడిగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా 50వేల విలువ చే సే వైర్ ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠా నల్లగొండ జిల్లా నిడమనూరుకు చెందినవారుగా గుర్తించారు. ఎ1ముద్దాయిగా కుంచం కోటేష్, ఎ2గా రూపాని గోపి, ఎ3గా రూపాని నాగయ్య,ఎ4 వరి కుప్పలు శీను, ఎ5గా కుంచం విజ య్ గా వున్నారని తెలిపారు. భారీ మొత్తంలో కాపర్ వైర్‌ను స్వా ధీనం చేసుకున్న పోలీసు సిబ్బం దిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, సీఐ రామకృష్ణారెడ్డి అభినందించి వారికి రివార్డ్ అందించినట్లు ఎస్ఐ చెప్పారు.

ప్రభుత్వ హాస్టల్ విద్యార్థి ఆత్మహత్యాయత్నం

- **అపస్మారక స్థితిలోకి విద్యార్థి**
- **చికిత్స నిమిత్తం మొదట జనరల్ ఆసుపత్రికి తర్వాత ప్రయివేటు ఆసుపత్రికి తరలింపు**
- **రెండు రోజులు అబ్జర్వేషన్లో పెడితే కానీ చెప్పలేమన్న వైద్యులు**

నవతెలంగాణ-సూర్యాపేట





డిగ్రీ మొదటి సంవత్సరం విద్యనభ్యసిస్తున్న విద్యార్థి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన సోమవారం రాత్రి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్టల్‌లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మేళ్ల చెరువుకు చెందిన విద్యార్థి శివమణి స్థానిక ప్రభుత్వ హాస్టల్లో ఉంటూ డిగ్రీ మొదటి సంవత్సరం విద్యను అభ్యసిస్తున్నాడు. కాగా సోమవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నంకు ప్రయత్నించాడు. చుట్టుపక్కల వారు గమనించి వారించడంతో విద్యార్థి అపస్మారక స్థితిలోకి చేరుకున్నాడు. దీంతో విద్యార్థిని మొదట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించగా అక్కడ తగిన సౌకర్యాలు లేవని చెప్పడంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించారు. విద్యార్థి ఆత్మహత్యాయత్నంకు సంబంధించిన కారణాలు తెలియ రాకపోగా విద్యార్థి చదువు పేరుతో హాస్టల్లో ఉంటూ ఓ హాస్పిటల్లో పనిచేస్తున్నట్లు తెలిసింది. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు హాస్టల్లో ఉండాల్సిన వార్డెన్ ఉండకపోవడంతోనే విద్యార్థులు ఇష్టానుసారంగా హాస్టల్కు వచ్చి వెళ్తున్నారు. సదరు విద్యార్థి ఏ కారణంతో ఆత్మహత్య యాత్నంకు ప్రయత్నించాడు. ఆ సమయంలో విద్యార్థి హాస్టల్లో కాకుండా బయట ఎందుకు ఉన్నాడు. అనేవి తెలియాల్సి ఉంది. హాస్టల్ వార్డెన్ స్థానికంగా ఉండక పోవడంతోనే ఇలాంటివి చోటు చేసుకుంటున్నాయని వార్డెన్ హాస్టల్ భారాన్ని వర్కర్లపై వదిలేసి తాను సమయపాలన లేకుండా ఇష్టానుసారంగా వచ్చి వెళ తుండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలువురు విద్యార్థులు పేర్కొంటున్నారు. హాస్టల్ ఎదుట కనీసం బోర్డుపై తన పేరు కూడా ఎక్కించుకోకపోవడం గతంలో పనిచేసిన వార్డెన్ పేరుతోనే బోర్డు ఉండడంతో విధుల పట్ల సదరు వార్డెన్ కు ఉన్న నిర్లక్ష్యం అర్థమవుతుంది. ఈ విద్యార్థి ఒక్కడే చదువు పేరుతో బయట పనిచేస్తున్నాడా లేక మరెవరైనా ఇలా పనిచేస్తూన్నారా అనే విషయాలను ఉన్నత అధికారులు తేల్చాల్సి ఉంది.

నూతన సాంకేతికతపై దృష్టి సాధించాలి

- **ఎల్ఐసీ బ్రాంచి చీఫ్ మేనేజర్ భానుకుమార్**

నవతెలంగాణ-కోదాడటౌన్

కాలానుగుణంగా వస్తున్న మార్పులను గమనిస్తూ టెక్నాలజీని అందుకుని ముందుకు సాగాలని కోదాడ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ భాను కుమార్ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో లియాఫీ కార్యాలయంలో అధ్యక్షుడు కంజుల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో భీమా రంగంలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన మార్పులపై ఏజెంట్లకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటుచేసిన ఎడ్యుకేషనల్ సెమినార్ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మోటివేటర్ అలీషాల యాదగిరి తో కలిసి వారు మాట్లాడారు. సీకేవైసీ, ఆనంద యాప్ వంటి నూతన టెక్నాలజీ పై ప్రొజెక్టర్ ద్వారా ఏజెంట్లకు అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరు భీమా రంగంలో కొత్త సామర్థ్యాలు, నూతన సాంకేతికతపై దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ బ్రాంచ్ మేనేజర్ రాజేంద్రప్రసాద్, ఏటీఎమ్ రాము, సంఘం అధ్యక్షులు కంజుల మోహన్ రెడ్డి, సెక్రటరీ మల్లేష్, కోశాధికారి సొందుమియా, డివిజన్ కోశాధికారి రమణారెడ్డి, జోనల్ జాయింట్ సెక్రెటరీ సూర్యనారాయణ, జోనల్, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

యాంటీ డ్రగ్స్‌పై వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-తిరుమలగిరి


పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం తిరుమలగిరి ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో మున్సిపల్ కేంద్రంలోని ప్రగతి డిగ్రీ కళాశాల లో విద్యార్థులకు వ్యాసరచన పోటీ లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ యువత విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలకు యువత విద్యార్థులు దూరంగా ఉండి తమవంతుగా తోటి యువకులను, విద్యార్థులను చైతన్యం చేయాలని కోరారు. గ్రామాలలో తమ తల్లిదండ్రులతో పాటు స్నేహితులకు డ్రగ్స్‌తో పాటు గంజాయి, గుట్కా లాంటివి తినకుండా వారికి వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం ప్రిన్సిపల్ నాగయ్య, నరోత్తం రెడ్డి, నర్సయ్య, అధ్యాపకులు సైదులు, వెంకన్న పాల్గొన్నారు.

చింతలపాలెంలో విజృంభిస్తున్న అతిసార

నవతెలంగాణ-చింతలపాలెం



మండల కేంద్రంలో అతిసార విజృంభిస్తుండంతో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి చొరవతో జిల్లా వైద్యాధికారులు స్పందించి తాత్కాలికంగా బెడ్లు ఏర్పాటు చేశారు. పరిశుభ్రతతోనే అతిసారను నియంత్రించవచ్చని డిస్టిక్ సర్వేలెన్స్ ఆఫీసర్ షేక్ నాజియా అన్నారు. చింతలపాలెంలో గత 20 రోజులుగా అతిసార విజృంభిస్తోంది. గ్రామంలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్య అధికారులు అందుబాటులో ఉంటున్న కూడా అతిసార విజృంభిస్తుండడంతో గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అతిసార వ్యాధి ఒక వీధి నుండి మరో వీధికి శరవేగంగా వ్యాప్తి చెందుతుంది. సోమవారం ఇద్దరికీ పరిస్థితి విషమించింది, మంగళవారం మరొకరికి పరిస్థితి విషమించడంతో 108 వాహనంలో హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో ఎంతకు డయేరియా కేసులు తగ్గుముఖం పట్టకపోవడం, వైద్యాధికారులు అవగాహన కల్పిస్తున్న అతిసార వ్యాధి విజృంభిస్తుండడంతో సమస్య ఎక్కడ ఉత్పన్నం అవుతుందో అధికారులకు అంతుపట్టడం లేదు. కాగా గ్రామంలో అతిసార వ్యాప్తి పై మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నందిరెడ్డి ఇంద్రారెడ్డి సిపిఐ నాయకులు ఉస్తేల నారాయణరెడ్డి తో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో జిల్లా వైద్యా అధికార యంత్రాంగం కదిలింది. చింతలపాలెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ ను షేక్ నాజియా సందర్శించారు. ఈ సందర్భంగా



ఆమె మాట్లాడుతూ గ్రామంలోని ఎంఆర్ సి భవనంలో బెడ్లు ఏర్పాటు చేశామని. ఇద్దరు డాక్టర్లతో పాటు వైద్య సిబ్బంది షిప్టులు వారీగా 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. గ్రామంలో వాటర్ శాంపిల్స్ ని పరీక్షలకు పంపామని వాటి ఫలితాలు వచ్చాక ఎక్కడ వాటర్ కలుషితం అవుతుందో తెలుసుకుంటామని. అదేవిధంగా గ్రామస్తులు కూడా వ్యక్తిగత శుభ్రత పాటించాలని కోరారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె వెంట డిప్యూటీ డిఎంహెచ్వో నిరంజన్, డిస్టిక్ స్టాటిస్టికల్ ఆఫీసర్ కొంపెల్లి మచ్చయ్య, ఎపిడే మియాలజిస్ట్ సతీష్, మెడికల్ ఆఫీసర్ సీతా మహాలక్ష్మి,ఎమ్ ఎల్ హెచ్ పి సచిన్, సిహెచ్ వినోద్,హెల్త్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

చెవిటి వెంకన్నకు ప్రాధాన్యత లేని పదవి

- **కాంగ్రెస్ కార్యకర్తల్లో ఆగ్రహం.. నిరాశలో వెంకన్న**

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్‌కు రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యులుగా ప్రాధాన్యత లేని పోస్టు ఇవ్వడంపై కార్యకర్తలు



మండిపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సోమవారం సాయంత్రం వెంకన్నను రైతు సంక్షేమ కమిషన్ సభ్యులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. గత నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి అంకిత భావంతో పని చేస్తున్న వెంకన్నకు ప్రాధాన్యం లేని పదవి కేటాయించడంపై రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన చెవిటి వెంకన్న యాదవ్ మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి ప్రధాన అనుచరుడిగా కొనసాగుతూ వచ్చారు. గత దశాబ్దాలుగా దామన్న వెంటే ఉంటూ పార్టీ కోసం పనిచేస్తున్నారు. అనంతరం ఆయన దామన్న ఆశీస్సులతో రెండు దఫాలుగా మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పనిచేశారు. అదేవిధంగా గడిచిన పది సంవత్సరాలుగా ఆయన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. యాదవ సామాజిక వర్గ పరంగా రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదవి తప్పకుండా వస్తుందని అందరూ భావించారు. కానీ ఊహించని విధంగా ప్రభుత్వం రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడిగా నియమించిన నేపథ్యంలో కార్యకర్తలు షోషల్ మీడియా వేదికగా బగ్గుమంటున్నారు. అధిష్ఠానం పునరాలోచన చేసి రాష్ట్ర కార్పొరేషన్ చైర్మెన్ పదవి కట్టబెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఆశించిన పదవి రాకపోవడంతో అసహనం వ్యక్తం చేసిన చెవిటి వెంకన్న తాను కేవలం కార్యకర్తగానే కొనసాగుతానని చెప్పారు.





ఈ పదవి తనకు అవసరం లేదని, అది తన రాజకీయ ప్రాధాన్యతను తగ్గించే చర్యగా భావిస్తున్నట్టు వ్యక్తపరిచారు.

రైతు సంక్షేమ కమిషన్ సభ్యుని పదవి మీద విమర్శలు..

రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యుని పదవిని, రాజకీయ వేదిక కంటే కూడా సాంకేతిక పదవిగా పరిగణిస్తున్నారు. ఇది రైతులకు పలు సలహాలు అందించేందుకు, అభివృద్ధి పథకాలను సమీక్షించేందుకు ఉపయోగపడుతుంది. కానీ ఈ పదవిలో మరింత వ్యూహాత్మకమైన, శక్తివంతమైన రాజకీయ పాత్ర ఉంటుందని భావించలేమని కొందరు అంటున్నారు. ప్రాధాన్యత గల పదవులు ఇవ్వకపోవడం పట్ల పార్టీ నాయకత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఎన్నో అటుపోట్లు ఎదుర్కొని పార్టీ కోసం కష్టపడిన వెంకన్న కు కార్పొరేషన్ చైర్మన్ ఇచ్చే విధానంలో కొంతమంది వ్యక్తులు అడ్డుపడి కావాలని సభ్యుడి గా నియమించినట్లు చేశారని తుంగతుర్తి లోని పలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశంలో ఆరోపిస్తున్నారు.

వెంకన్న అసహనం.. కార్యకర్తల నిరాశ

చెవిటి వెంకన్న కూడా ఈ పదవిపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇలాంటి పదవి తనకు అవసరం లేదన్నారు. తాను రాజకీయాల్లో మరింత సానుకూల పాత్ర పోషించాలని అనుకున్నానని కానీ ఇప్పుడు ఈ నిర్ణయంతో పార్టీ కార్యకర్తగా కొనసాగడమే సరిపోతుందని భావిస్తున్నట్టు నవతెలంగాణతో తెలిపారు. చెవిటి వెంకన్నకు మద్దతుగా ఉన్న కార్యకర్తలు ఈ నిర్ణయాన్ని తీవ్రమైన తప్పిదంగా భావిస్తున్నారు. ఈ చర్యలు పార్టీలో వివాదాలు పెంచుతున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

పరిస్థితి ఎలా ఉంటుందో ?

ఈ పరిణామం కాంగ్రెస్‌లో భిన్నాభిప్రాయాలు తీసుకురావడానికి దారితీసే అవకాశముంది. పార్టీ శ్రేణుల్లో పెరుగుతున్న ఆగ్రహం, సీనియర్ నేతలకు సరైన గుర్తింపు ఇవ్వకపోవడం వంటి అంశాలు, రాబోయే ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో చెవిటి వెంకన్న, తన పదవిని అంగీకరిస్తారా లేదా, పార్టీకి భవిష్యత్తులో ఎలా సేవ చేస్తారన్నది చూడాల్సి ఉంది.

టీడీపీ మున్సిపల్ అధ్యక్షులు జంగయ్యగౌడ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్యగౌడ్ జన్మదిన వేడుకలను మంగళవారం ఆ పార్టీ మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జంగయ్యగౌడ్ కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీచేశారు. అనంతరం జంగయ్యగౌడ్‌ను పూలమాలలు, శాలువాలతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ప్రధానకార్యదర్శి వర్కాల వెంకటేశంగౌడ్, ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలుయాదవ్, నాయకులు సిలివేరు రాజు, గుమ్మడి అంజిరెడ్డి, పోలోజు గోవిందాచారి, యాట వెంకటేశం, గోశిక పాండు, తేజ, సంజయ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ గ్లోబల్ పీస్ అవార్డు అందుకున్న బండిరాజుల శంకర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ సిటిజెన్స్ కౌన్సిల్ హైదరాబాద్ ప్రకటించిన మహాత్మాగాంధీ గ్లోబల్ పీస్ అవార్డు 2024ను విద్యావేత్త బండిరాజుల శంకర్ మంగళవారం హైదరాబాద్, బొగ్గుల కుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో జరిగిన మహాత్మాగాంధీ జయంతి ముగింపు ఉత్సవాల్లో, విధాన పరిషత్ డిప్యూటీచైర్మెన్ బండ ప్రకాశ్, అతిథుల చేతుల మీదుగా అందుకున్నారు.శాలువాతో సన్మానించారు.మెమొంటో అందజేశారు.ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్,బీసీ కమిషన్ చైర్మెన్ గోపిశెట్టినిరంజన్, హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ బి.చంద్రకుమార్, సుప్రీంకోర్టు న్యాయవాది డీఎల్.పాండు, సంస్థ అధ్యక్షులు డా. రాజ్‌నారాయణ్, కార్యక్రమ సమన్వయకర్త డా. రవితేజ శుభాకాంక్షలు, తెలుపుతూ అభినందించారు.



వెంకటయ్య సేవలు మరువలేనివి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

అమరజీవి కందాల రంగారెడ్డి సహచరుడు , నీతికి నిజాయితీ నిలువుటద్దం, నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేస్తు ,పిల్లాయిపల్లి కాలువ సాధనకోసం పోరాడిన ఎర్రజెండ ముద్దు బిడ్డ గూడి వెంకటయ్య సేవలు మరువలేనివని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీసభ్యులు కొండమడుగు నర్సింహ అన్నారు.మంగళవారం గూని వెంకటయ్య(93) మృతి చెందగా ఆయన మృతదేహాన్ని కొండమడుగు సందర్శించారు. పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సీపీఐ(ఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు, ప్రసాదం విష్ణు, పార్టీ మండలకమిటీ సభ్యులు కలుకూరి భిక్షపతి, నాయకులు కోడి బాలనర్సింహ, కృష్ణ, వంశీ, మహేశ్, నర్సింహ పాల్గొన్నారు.



మంచినీటి పంపిణీ వ్యవస్థ బలోపేతానికి కృషి

- జెడ్పీ సీఈవో శోభారాణి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

గ్రామాలలో మెరుగైన విధంగా మంచినీటి పంపిణీ వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు జిల్లా ప్రజా పరిషత్ సీఈవో ఎన్.శోభారాణి అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో మంగళవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద మంచినీటి పంపిణీ సహాయకులకు శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటి సరఫరాలో అంతరాయం కలగకుండా నాణ్యమైన మంచినీరు ప్రజలకు అందేలా, రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందన్నారు. చేతిపంపులు మైనర్ రిపేర్ ఎలా చేసుకోవాలి, మేజర్ రిపేర్, త్రీఫేస్ ,టూ పేస్, పీవీసీ పైప్ లైన్ లీకేజ్ అరికట్టే అంశంపై సూచనలు చేశారు. నీటి నాణ్యత పరీక్షలు తప్పనిసరి అన్నారు. సరఫరా వ్యవస్థలో అనునిత్యం జాగ్రత్తలు పాటించాలని సూచించారు. బ్లీచింగ్ పౌడర్ తగిన మోతాదులో కలపాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎంపీడీవో సత్య ఆంజనేయప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ సుప్రియ, మోటకొండూరు మహేష్, నీటిశుద్ధి నిర్వాహకులు రాజన్న, లలిత, ఎంపీఓ అనురాధ , నీటి పంపిణీ సహాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పాల సేకరణ ధరను తగ్గిస్తే మదర్‌డెయిరీని ముట్టడిస్తాం

నవతెలంగాణ-రాజపేట

రైతులను ఆదుకుంటామని చెప్పిన నూతన పాలకవర్గం పాల సేకరణ ధర తగ్గించారని, వెంటనే ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోకపోతే మదర్ డెయిరీని రైతులతో కలిసి ముట్టడిస్తామని రాజపేట పాలసొసైటీ చైర్మెన్ సంధిల భాస్కర్‌గౌడ్ హెచ్చరించారు.మంగళవారం తోటి చైర్మెన్లతో కలిసి ఆయన మంగళవారం విలేకర్లతో మాట్లాడారు.మదర్‌డెయిరీ పాలకవర్గానికి వినతిపత్రం అందజేశారు.నూతన పాలకవర్గం పాడి రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకోవాలన్నారు. కొత్త పాలకవర్గంపై గంపెడాశలు పెట్టుకున్న రైతులకు పాల ధర తగ్గించి తీరని నష్టం జరిగేలా చేశారన్నారు.ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని, లేనిపక్షంలో రైతులందరూ కలిసిమదర్‌డెయిరీ ముట్టడి కార్యక్రమం చేపడతామని చైర్మెన్లంతా ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ కార్యక్రమంలో సంధిల భాస్కర్‌గౌడ్, వెంకటనర్సింహారెడ్డి, సతీష్‌రెడ్డి, ఒగ్గు భిక్షపతి, నీల రమేష్, బాబురెడ్డి, విట్టల్, మేక నర్సింలు, మాసాపేట కృష్ణ, యాదగిరి, రమేష్, ఊదరి రాములు, బర్మమధు, ధర్మారెడ్డిగూడెం రవి, బాల మల్లేష్, మామిడాల సోమయ్య మైసయ్య, ఈదయ్య పాల్గొన్నారు.

చంద్రమ్మ కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం బేగంపేట గ్రామంలో చింత్తిగారి చంద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.వారి కుటుంబానికి ఆర్థిక సాయంగా బీఆర్ఎస్ నాయకులు మంత్రాల సుమన్ మంగళవార 50 కిలోల బియ్యం అందజేశారు. చంద్రమ్మ కుటుంబాన్ని ఓదార్చి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గ్రామ శాఖ అధ్యక్షులు మూల హరినాథ్, గడ్డమిది మహేష్, చిగుర్లగణేష్, గౌర వినయ్, చింత్తిగారి నర్సింహులు, పాల్గొన్నారు.

పాముకుంటలో గాలికుంటు టీకాలు

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం పాముకుంట గ్రామంలో మంగళవారం ఉచితంగా గేదెలు 45, పశువులు139,(ఆవులకు, ఎడ్లకు) వాటి దూడలు(నాలుగు నెలలు వయస్సు నుండి) పశువులకు గాలికుంటు వ్యాధి నివారణా టీకాలు వేశారు.ఈ కార్యక్రమములో మండల పశు వైద్యాధికారి యం. చంద్రారెడ్డి, జి.అశోక్, యస్.బాలకిషన్, శ్రీకాంత్, ఎడ్ల.నరేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధి, సేవా కమిటీ సభ్యులు నంగునూరు రాజుకు సన్మానం

నవతెలంగాణ-రాజపేట



రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు, రాజపేట మండల ఆర్యవైశ్య యువజన విభాగం అధ్యక్షులు నంగునూరు రాజును శ్రీ సత్యసాయి సేవా సంస్థల నిర్వాహకులు చేనేతశాలువాతో సత్కరించారు.రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సత్యసాయి బాబా 99వ జన్మదినం పురస్కరించుకొని మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా సత్యసాయి యోజన విభాగం ఆధ్వర్యంలో 99 సంకీర్తనల భజన మాల నిర్వహించారు.నారాయణ సేవలో పాల్గొన్న బుడమ సత్యనారాయణ, ఇమ్మడి నర్సింలు, ఉప్పల మనీష్, పెద్ది సంతోష్, బెజిగం శ్రీనివాసులు, బుడమ నిశాంత్, నంగునూరు రాజులైన పలువురు ఆర్యవైశ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు.

ఉపాధిపనులపై సమీక్ష

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయం లో, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం పనులపై పంచాయతీ కార్యదర్శి వి.సాయిలు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. జాతీయ ఉపాధిహామీ చట్టంలో చేపట్టాల్సిన పనులు, పలు అంశాల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ క్లార్కు, రమేష్, అంగన్వాడీ టీచర్ సుధారెడ్డి, సావిత్రి, కిష్టయ్య , శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ మానస తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల కాపర్ల సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలంలోని వీరవెల్లి గ్రామ గొర్రెల కాపరుల సంఘానికి ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ మంగళవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిల్లా సహకారఅధికారితో మాట్లాడి త్వరలో ఎన్నికలు నిర్వహించేలా చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు.వినతిపత్రం అందజేసిన వారిలో వీరవెల్లి కుర్మ సంఘము నాయకులు రేగు బీరప్ప, పెద్దకుర్మ రేగు ఇస్తారి, పెద్దకుర్మ రేగు అంజయ్య , రేగు సిద్దులు ఉన్నారు.

పోచంపల్లి మున్సిపల్‌కేంద్రానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

చేనేత వస్త్రాలకు.ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచిన పర్యాటక కేంద్రంగా పోచంపల్లి మున్సిపల్ పట్టణానికి ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్‌చేశారు.మంగళవారం ఆ పార్టీ పోచంపల్లి రెండవ పట్టణ మహాసభ గూడూరు రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత వస్త్రాలకు ప్రపంచ దేశాలలోనే అత్యంత పేరు ప్రఖ్యాతిగాంచిన పర్యాటక కేంద్రంగా పోచంపల్లి గుర్తింపు వచ్చిందన్నారు.భాగ్య నగరానికి కూతవేటు దూరంలో ఉన్న పోచంపల్లి అభివృద్ధి.మాత్రం జరగలేదన్నారు.పోచంపల్లి మున్సిపల్ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు.టూరిజం పార్కుఏర్పాటు చేసి గాలికి వదిలేసారు అన్నారు పోచంపల్లి కేంద్రంలో గల చెరువును మినీ ట్యాంక్ బండి గా చేస్తామని పాలకులు అనేక హామీలు ఇచ్చి ఏమాత్రం కూడా అభివృద్ధి చేయకుండా వదిలేశారని విమర్శించారు.రాష్ట్రంలో ఉపాధి కల్పన పారిశ్రామిక అవసరాలను అవసరమైన మానవ వనరులను తయారు చేసేందుకు నైపుణ్యం యూనివర్సిటీని పోచంపల్లిలో ప్రకటించి యూనివర్సిటీని తరలించిన పరిస్థితి. తక్షణమే పోచంపల్లి చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా మార్చాలని కోరారు. హైదరాబాద్‌కు కూత వేటు దూరంలో ఉన్న పోచంపల్లి పర్యాటక కేంద్రం ఏమాత్రం కూడా అభివృద్ధి నోచుకోలేదన్నారు.ఎన్నికలకు ముందు ఎమ్మెల్యేకుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అనేక వాగ్దానాలు చేసి ఏ ఒక్కటి అమలుచేయలేదన్నారు. ప్రభుత్వాస్పత్రిలో 24 గంటల వైద్య సదుపాయాలు కల్పిస్తామని చెప్పి నేటికీ అమలు చేయలేని పరిస్థితి ఉందన్నారు.తక్షణమే పోచంపల్లి పట్టణకేంద్రంలో 50 పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేసి పేదలకు వైద్య సేవలు అందే విధంగా చూడాలని కోరారు. పార్టీ రెండవ పట్టణ మహాసభల సందర్భంగా నూతన కార్యదర్శిగా దుబ్బాక జగన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి,పట్టణ కమిటీ సభ్యులు బాలనర్సింహ, బుగ్గ లక్ష్మయ్య, వడ్డెపల్లి యాదగిరి, గుణముని కృష్ణ, వేదికమలమ్మ,అనిల్‌రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి,ప్రసాదం విష్ణు, మంచాల మధు తదితరులు పాల్గొన్నారు.



‘పది’ ఫలితాల్లో ..

జిల్లా ఉత్తమఫలితాలు సాధించేదిశగా ముందుకెళ్లాలి



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పదవ తరగతి ఫలితాల్లో జిల్లాను ఆదర్శంగా ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ముందుకెళ్లాలని జిల్లా విద్యాధికారి సత్యనారాయణ అన్నారు..మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం.అమ్మ ఆదర్శ పాఠశాల సందర్శించి ఈనెల 25 వరకు పనులు పూర్తి చేయాలని కోరారు.జిల్లావ్యాప్తంగా పదో తరగతి పరీక్షల కోసం ప్రత్యేక తరగతులను ప్రారంభించామన్నారు.జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలో ఉపాధ్యాయులు బదిలీలు పూర్తయ్యాయని తెలిపారు.జిల్లావ్యాప్తంగా ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత లేదని తెలిపారు.మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి పాత బకాయిలు మంజూరు అయ్యాయని, ఇందులో భాగంగా 8, 9, 10వ తరగతి సంబంధించిన గుడ్లకు సంబంధించిన రేటు ప్రభుత్వం ఇంకా అమలు చేయలేదని ప్రభుత్వం రేటు అమలుపరిచిన వెంటనే వాటికి సంబంధించిన పిల్లలు కూడా పూర్తి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పుష్పలత, శ్రీనివాస్‌రెడ్డి, కళావతి, జ్యోతి, విజయలక్ష్మి, సంధ్య శ్రీనివాసులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మెన్ కుక్క సుశీల, భవిత పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని కలిసిన రీజినల్ రింగ్ రోడ్డు బాధితులు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్


రీజనల్‌రింగ్ రోడ్డు వల్ల భూములు కోల్పోతున్న చౌటుప్పల్ మండలంలోని పలుగ్రామాల రైతులు, భువనగిరి నియోజకవర్గంలోని రాయగిరి ప్రజలు, గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని హైదరాబాద్‌లోని తన నివాసంలో మంగళవారం కలిశారు.రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్నామని ప్రభుత్వంతో మాట్లాడి అలైన్మెంట్ మార్పించాలని లేదా బహిరంగ మార్కెట్ విలువ ద్వారా పరిహారమైన చెల్లించాలని కోరారు.రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణభాగం ఔటర్‌రింగ్ రోడ్డు నుండి 40 కిలోమీటర్ల మేర తీసుకున్నారని,ఉత్తర భాగానికి వచ్చేసరికి ఔటర్ రింగ్ రోడ్డు నుండి 28 కిలోమీటర్ల దూరం మాత్రమే తీసుకున్నారని ఆయన దృష్టికి తీసుకొచ్చారు.కాగా ఉత్తరభాగం దక్షిణ భాగం జంక్షన్ చౌటుప్పల్ వద్ద వస్తున్న నేపథ్యంలో భూములు ఎక్కువగా కోల్పోవాల్సి వస్తుందని, వీలైతే అలైన్ మెంట్ లో మార్పులు తీసుకురావాలని,అది సాధ్యం కానీ ఎడల భూములు కోల్పోతున్న తమకు ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో ఎంత ధర అయితే ఉందో అంత ధర చెల్లించే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి చర్చించాలని వేడుకున్నారు.ఈ సమస్య తన దృష్టిలో ఉందని త్వరితగతిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యను చర్చిస్తానని రీజినల్ రింగ్ రోడ్డు బాధితులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



గుట్టలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట పట్టణంలో నెలకొన్న ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు డిమాండ్ చేశారు.ఆ పార్టీ పట్టణ కమిటీ సమావేశం మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మాటూరి మల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో చాలా సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.పాతగుట్ట రోడ్డు వద్ద బోర్డ్స్ అడ్డం పెట్టడం,రోడ్డు బాగా లేకపోవడం వలన భక్తులు పాతగుట్టకు వెళ్లడం లేదన్నారు.వెంటనే పాతగుట్టకు వెళ్లే రోడ్డు దగ్గర సర్కిల్ ఏర్పాటు చేసి సూచిక బోర్డులు పెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే బస్సులు పట్టణ బస్టాండులో ఆపకుండా వెళ్లడం వలన స్థానిక ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారిందని,బస్టాండ్ ఆవరణలో వ్యాపారాలు నడవక దుకాణాలు బంద్ చేసుకొనే పరిస్థితి వచ్చిందన్నారు.డిసెంబర్ 26న సీపీఐ 100వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్ళెం కృష్ణ, జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, మండల కార్యదర్శి కల్లపల్లి మహేందర్, సహాయ కార్యదర్శి పేరబోయినమహేందర్, పట్టణ కార్యదర్శి గొప్పగాని రోజు మున్సిపల్ కొఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, మండల కార్యవర్గ సభ్యులు పేరబోయినబంగారు, అరె పుష్ప, పి.వెంకటేశం, బి.రాములు, ఇస్తారి, యాదగిరి, ఇస్మాయిల, శ్రీను,ప్రదీప్, సత్తిబాబు,నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.



బిల్లుల సాధన కొరకు నల్ల బ్యాడ్జీలతో నిరసన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో డీఏ,పీఆర్సీ, పెండింగ్ బిల్లుల సాధన కొరకు టీపీయూఎస్ (తపస్) ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలిక పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన కార్యక్రమం చేపట్టారు.తపస్ జిల్లాబాధ్యులు వెంకటేశ్ మాట్లాడారు.ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.ప్రతిసారి పీఆర్సీ అమలులో జాప్యం జరగడం సాధారణంగా మారిపోయిందని, దీనివల్ల ఉపాధ్యాయులు ఆర్థికంగా ప్రతిసారి నష్టపోతున్నారని తెలిపారు.ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల చిన్న చూపు చూస్తే రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో ఫలితం అనుభవిస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి లక్ష్మి బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి .మంజుల ,స్కూల్ అసిస్టెంట్ రాష్ట్ర అధ్యక్షులు పి.నరేంద్రస్వామి, పి.రంగయ్య, ఆర్.సత్యనారాయణరెడ్డి, ఆర్ సైదులు, పరమేష్, మేఘరాజు, శంకర్‌రెడ్డి, జె.సైదులు, సత్యనారాయణ, శ్రీధర్, మల్లేశం పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) ఆలేరు పట్టణ కార్యదర్శిగా ఎంఏ ఇక్బల్ ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-ఆలేరుటౌన్



సీపీఐ(ఎం) ఆలేరు పట్టణ కార్యదర్శిగా ఇక్బాల్ ఏకగ్రీవ ఎన్నికయ్యారు. ఆలేరు పట్టణంలోని వైఎస్ఎన్ గార్డెన్‌లో జరిగిన సీపీఐ(ఎం) ఆలేరు మున్సిపల్ పట్టణ రెండవ మహాసభలో సిపిఎం పట్టణ కార్యదర్శిగా ఎంఏ ఇక్బాల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మాటూరి బాలరాజు తెలిపారు.9 మంది సభ్యులతో పట్టణ కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. మోరిగాడి రమేష్, వడ్డేమాన్ బాలరాజు ,బొప్పిడి యాదగిరి ,తాళ్లపల్లి గణేష్ ,చెన్న రాజేష్ ,కాసుల నరేష్ ,భువనగిరి గణేష్ ,శాంత, గౌరవ సభ్యులుగా ఘనగాని మల్లేశం ,మోరిగాడి చంద్రశేఖర్ లను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు మాట్లాడుతూ రానున్న మూడు సంవత్సరాల కాలంలో పట్టణంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం తీర్మానాలు చేసినట్టు తెలిపారు. ఆలేరులో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని, ఐసీయూ సేవలు అందుబాటులోకి తేవాలని కోరారు. ఆలేరును వెంటనే రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.పట్టణంలోని యువత నిత్యం హైదరాబాద్ లాంటి ప్రాంతాలకు పని కోసం వందలాది మంది వెళ్తున్నారని, ఇక్కడ పరిశ్రమ స్థాపనకు ప్రభుత్వం కృషి చేయాలని చెప్పారు.ఆలేరు పెద్ద వాగు పై ఉన్న బిడ్జిని వెడల్పు చేయాలని, ఆలేరు మున్సిపాలిటీకి డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని, రంగనాయక గుడి ప్రాంతం ముంపు నుండి కాపాడడం కోసం పెద్దమ్మ గుడి నుండి ఈదెమ్మ గుడి వరకు వరద కాలువ నిర్మించాలని తెలిపారు. కాటమయ్య నగర్ నుండి బైపాస్ వరకు సీసీరోడ్డు నిర్మాణం, వీధి లైట్లు ఏర్పాటు, పెద్ద వాగు వరకు మురికి కాలువ నిర్మాణం చేపట్టాలని సూచించారు. క్రాంతి నగర్, సిల్క్ నగర్ ,బీసీ కాలనీ లలో సిసి రోడ్లు మురికి కాలువల నిర్మాణం చేపట్టాలని చెప్పారు.ఆలేరు నుండి నిత్యం హైదరాబాద్ ఇతర ప్రాంతాలకు పనులపై వెళ్తున్న ప్రజల అవసరాలకు అనుగుణంగా సూపర్ ఫాస్ట్ ట్రైన్లను పట్టణంలో హాల్టింగ్ ఇవ్వాలని అన్నారు. రైల్వే ట్రాక్ అవతల కాలనీలోని విద్యార్థులు,ఇతర వృత్తుల వారు రోడ్డు దాటే వారి ఇబ్బందులను తొలగించడం కోసం హైస్కూల్ వద్ద మెయిన్ రోడ్డుపై స్కై వే నిర్మాణం చేపట్టాలని, బహదూర్ పేట, ఆలేరు మధ్య ఉన్న వాగుపై హై లెవెల్ బిడ్జి నిర్మాణం చేపట్టాలని పేర్కొన్నారు.పెరిగిన జనాభా చిన్న పిల్లల సంఖ్య రిత్య పట్టణంలో కొత్తగా అంగన్వాడి సెంటర్లను ఏర్పాటు చేయాలని కోరుతూ పై అంశాలపై పలు తీర్మానాలు మహాసభలో ఆమోదించారు.



రాజకీయాలకతీతంగా పరిశ్రమను పారదోలుదాం

నవతెలంగాణ-రామన్నపేట

రాజకీయాలకతీతంగా నాయకులు, కార్యకర్తలు ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని ఆదాని-అంబుజా సిమెంటు పరిశ్రమ ఏర్పాటును కొత్త కంఠంతో వ్యతిరేకిస్తూ పారద్రోలాలని అఖిలపక్షాల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం మండలకేంద్రంలో అఖిలపక్షాల, పర్యావరణ పరిరక్షణ వేదిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పరిశ్రమ మూలంగా రామన్నపేట పర్యావరణ, ప్రజారోగ్యం దెబ్బతిని భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని, పరిశ్రమను వ్యతిరేకించి మన అభిప్రాయాన్ని స్వచ్ఛంగా చెప్పేందుకు అవకాశం ఉందని అందరూ ముక్తకంఠంగా ఏకాభిప్రాయంతోని వ్యతిరేకిస్తే కంపెనీ వెనుదిరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్‌రెడ్డి, పర్యావరణ పరిరక్షణ వేదికమండల కన్వీనర్ జల్లెల పెంటయ్య, కో కన్వీనర్ ఎండిరెహన్, కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ, టీడీపీ, బీఎస్పీ, డిఎస్పీ నాయకులు పల్లపు దుర్గయ్య, ఊట్కూరి నరసింహ, బొడ్డుపల్లి వెంకటేశం, గోదాసు పృధ్వీరాజ్, మీర్జా ఫజల్ బేగ్, జమీరుద్దీన్, నకిరేకంటి నరేందర్, గూనిరాజు, కందుల హనుమంతు, గొరిగే సోములు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ కౌన్సిల్ సభ్యునిగా శ్రీనివాస్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ స్టేట్ కౌన్సిల్‌సభ్యునిగా ఆలేరు పట్టణానికి చెందిన సముద్రాల శ్రీనివాస్ మంగళవారం ఎన్నికయ్యారు. నియామక పత్రాన్ని జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఎం శ్రీనివాస్ అందజేశారు.నియామకానికి సహకరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సంతోష్‌కు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.



2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్

త్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చాలని, 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. మంగళవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం ఆ పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులు రాగీరు కిష్టయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. త్రిబుల్ ఆర్‌లో భూములు, ప్లాట్లు, ఇండ్ల స్థలాలు, ఇండ్లు కోల్పోతున్న భూ నిర్వాసితులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకొని వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్యులకు భారంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేయాలని డిమాండ్‌చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదల కడుపులు కొడుతూ పెద్దల పొట్టలు నింపుతుందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, బూర్గు కృష్ణారెడ్డి, మండలకార్యదర్శి గంగదేవి సైదులు, మండలకమిటీ సభ్యులు తడక మోహన్, బొజ్జ బాలయ్య, చింతల సుదర్శన్, కొండె శ్రీశైలం, పొట్ట శ్రీను, మీసాల శ్రీను, పల్లె శివ, చెన్నబోయిన వెంకటేశం, ఆదిమూలం నందీశ్వర్, సబిత, పద్మ బోయ యాదయ్య పాల్గొన్నారు.

144 కిలోల గంజాయి దహనం

- ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని మూడు జిల్లాలకు సంబంధించిన డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో కేసులలో స్వాధీనం చేసుకున్న గంజాయిని కాల్చివేశామని ఉమ్మడి నల్గొండ డిప్యూటీ కమిషనర్ ఏ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సోమవారం భువనగిరి మండలం తుకాపురం గ్రామంలోని రోమా ఇండస్ట్రీస్ నందు నల్గొండ జిల్లా ఎక్సైజ్ అధికారి సంతోష, భువనగిరి ఎక్సైజ్ అధికారి సైదులు, సూర్యాపేట జిల్లా ఎక్సైజ్ అధికారి లక్ష్మణ్ నాయక్ తో పాటు ఎక్సైజ్ సీఐ ల ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం కేసులలో సీజ్ చేసిన గంజాయి (144) కిలోలు, గంజాయి చాక్లెట్లు (4.5) కిలోలు, ఆశిష్‌ఆయిల్ (40) మిల్లీలీటర్లను ఎక్సైజ్ కమిషనర్ ఆధ్వర్యంలో కాల్చివేశామన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి సూర్యాపేట కోదాడ రామన్నపేట ఎక్సైజ్ సీఐలు, భువనగిరి, ఆలేరు, కోదాడ, చండూరు ,సూర్యాపేట ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



25న సీపీఐ(ఎం) మండల మహాసభను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

ఈనెల 25న వడపర్తి గ్రామంలో నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) భువనగిరి మండల 8వ మహాసభకు సభ్యులంతా హాజరై జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు.మంగళవారం సుందరయ్యభవన్ భువనగిరిలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండ అశోక్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండు పంటలకు సంబంధించిన రైతుభరొసా కింద డబ్బులు వెంటనే విడుదల చేసి రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు అనేక వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలులో మాత్రం చిత్తశుద్ధి లేదని విమర్శించారు.ఇప్పటికైనా అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ ఇవ్వాలని, రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శివర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య, ఏదునూరి మల్లేశం, అన్నంపట్ల కృష్ణ, కొండమడుగు నాగమణి , మండల కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య, పాండాలమైసయ్య,మోటెఎల్లయ్య కొండపురంయాదగిరి పాల్గొన్నారు.



అంబుజా సిమెంట్ కంపెనీని రద్దు చేయాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రామన్నపేట మండలంలో నిర్మించనున్న ఆదానీ అంబుజా సిమెంట్ కంపెనీ రద్దు చేయాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించి, జిల్లా (స్థానిక సంస్థల) అధనపు కలెక్టర్ కె.గంగాధర్‌కు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామన్న పేటలో ఎట్టి పరిస్థితుల్లోనూ సిమెంట్ కంపెనీ ఎర్పాటు చెయ్యనీయమని, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న సిమెంట్ కంపెనీ ప్రాణం పోయినా ఇటుక కూడా నిర్మాణం కానివ్వమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రేపు జరిగే ప్రజాభిప్రాయ సేకరణ జరగనివ్వమన్నారు.రామన్నపేట ప్రజలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు బక్క మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, సాల్వేర్ అశోక్, గొరిగి నరసింహ, పున్న వెంకటేశం, ఎండి ఆమీర్, నాయకులు కన్నెబోయిన బలరాం , కోళ్ల స్వామి, మెట్టు మహేందర్ రెడ్డి, రేఖ, యాదయ్య, ఎస్.కె చాంద్, జాడ సంతోష్ , కూనూరు ముత్తయ్య జంగిలి నరసింహ, మిర్యాల మల్లేశం, బాలగోని శివ, లవణం రాము, రామిని లక్ష్మణ్, కోనూరు శ్రీనివాస్ , గర్దాస్ విక్రమ్,వెంకన్న పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ యూనిట్ ప్రారంభం

నవతెలంగాణ-రామన్నపేట

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్‌సీసీ యూనిట్ ప్రారంభోత్సవం కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ టీఎం లక్షారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ రాహత్‌ఖానం మాట్లాడుతూ నిరంతర కృషి ఫలితంగా ప్రభుత్వ కళాశాల రామన్నపేటకు గ్రూప్ హెడ్ క్వార్టర్ సికింద్రాబాద్ కు చెందిన 31(టీ) బెటాలియన్, ఎన్‌సీసీ నల్గొండ వారు కళాశాలకు ఎన్ సి సి యూనిట్ ని మంజూరు చేశారని దీనికి ఎన్ సి సి కేర్ టేకర్ ఆఫీసర్‌గా డాక్టర్ రాచమల్ల శ్రీను వ్యవహరిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుబేదార్ మేజర్ ఎల్.మాధవరావు, సుబేదార్ జగన్నాథం, హవల్దార్ మల్లప్ప, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | అక్టోబర్ 23, 2024 | www.navatelangana.com

మానసిక ఆరోగ్యానికి ధ్యానం దోహదం

నవతెలంగాణ-తిరుమలగిరి

శారీరక మానసిక ఆరోగ్యానికి ధ్యానం దోహదపడుతుందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్ తెలిపారు. సోమవారం తిరుమలగిరి మండలం ఆదర్శ పాఠశాల (అనంతారం)లో విద్యార్థులు సాయంకాల సమయంలో అరగంట పాటు ధ్యానం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్ మాట్లాడారు. ధ్యానం, యోగాసనాలు, ముద్రలు చేయడం వల్ల బిపి, మధుమేహం, ఒత్తిడి, థైరాయిడ్, ఊబకాయం వంటి సమస్యలు తగ్గుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని లు వనిత, స్వాతి,సంగీత అధ్యాపకులు క్రాంతి కిరణ్, మోహన్, భరత్, నర్సయ్య, మధుకర్ పాల్గొన్నారు.

రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకురావాలి

నవతెలంగాణ-మోతె

రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సిరికొండ పిఎసిఎస్ చైర్మన్ కొండపల్లి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి అన్నారు మంగళవారం మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామ సమీపంలోని శ్రీరాంసాగర్ కాల్వ పక్కన సిరికొండ పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి డైరెక్టర్లు పందిరి వెంకటరెడ్డి భీష్మ రెడ్డి నందిగామ కృష్ణారెడ్డి సతీష్ బాబు నూకల రాజిరెడ్డి బ్యాంక్ సీఈవో బాణాల అనంతరెడ్డి సిబ్బంది శ్రీను మధు సతీషు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-నాంపల్లి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాంపల్లి మండలంలోని మేళ్లవాయి గ్రామంలో కొమ్ము లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన పసునూరు, మేళ్లవాయి గ్రామ శాఖ మహాసభలకు హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని వాటి కోసం ప్రజలతో పెద్ద ఎత్తున ప్రభుత్వం మెడలు వంచైనా వాగ్దానాల అమలుకు కృషి చేస్తామని అన్నారు. ప్రభుత్వం ఇటీవల రైతు బంధు ఇవ్వలేమని చేతులెత్తేయడం తగదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నియోజకవర్గానికి 5000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వ భూములను గుర్తించి పేదలకు పంపిణీ చేయాలని అందులోని ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వానికి ప్రజా సమస్యల ఎడల కనీస అవగాహన లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ఏ ఒక్కటి అమలుకు నోచుకోవడం లేదని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న ధరలు, నిరుద్యోగం సమస్యలపై ప్రభుత్వం చర్చించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలను అరికట్టడంలో విఫలం చెందుతుందని తెలిపారు. రైతాంగానికి మార్కెట్ ద్వారా గిట్టుబాటు ధర కల్పించాలని వరి, పత్తి తడిసిన ధాన్యానికి మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, గ్రామ శాఖ కార్యదర్శి కొమ్ము లక్ష్మయ్య, పస్నూరూ శాఖ కార్యదర్శి వాసిపాక ముత్తిలింగం, కే.ముఖేష్, కుందేళ్ళ పర్వతాలు, అందుగుల రాములు, గడ్డం ఎల్లేష్, పగిళ్ల యాదయ్య, రామలింగం, సైదమ్మ, వెంకటమ్మ, అండాలు పాల్గొన్నారు.



సిమెంట్ ఫ్యాక్టరీని వ్యతిరేకిస్తూ ఉరితాళ్లతో కార్మికుల నిరసన

నవతెలంగాణ-రామన్నపేట

కాలుష్యాన్ని వెదజల్లే అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయొద్దంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం కార్మికులు మండలకేంద్రంలోని ఫ్యాక్టరీ గేటు ముందు ఉరి తాళ్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ సిమెంట్ పరిశ్రమ వల్ల మొత్తం ప్రాంతమంతా వాయు, నీటి, శబ్ద కాలుష్యం అవుతుందని ఫలితంగా అస్తమా, గుండె సంబంధిత వ్యాధులు, చర్మ వ్యాధులు వస్తాయని, శబ్ద కాలుష్యంతో ప్రజలలో మతిమరుపు వచ్చే ప్రమాదం ఉన్నదని అనేక అధ్యయనాలు తెలియజేస్తున్నాయని తెలిపారు. ప్రజల ప్రాణాలకు హాని కలిగించే పరిశ్రమ ఆలోచన ను ప్రభుత్వం ఉపసంహరిచుకోవాలని రేపు జరిగే ప్రజాభిప్రాయ సేకరణలో రాజకీయాలకతీతంగా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ గొరిగే సోములు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బందెలభిక్షం, నాయకులు గాదె నరేందర్, గాదె కృష్ణ, వంగాల మారయ్య, నకిరికంటి రాము, మోటి అంజయ్య, ఏనుగు నర్సింహ, రేగు జంగయ్య, గొరిగే మల్లేశం, రాసాల రమేష్, షానగండ వెంకటేశ్వర్లు, తరిగొప్పుల వెంకటరెడ్డి, తన్నీరు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా జనంపల్లి గ్రామస్తుల నిరసన

రామన్నపేటలో ఏర్పాటు చేయబోయే అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వ్యతిరేకిస్తూ మండలంలోని జనంపల్లి గ్రామానికి చెందిన అఖిలపక్ష నాయకులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి, ఫ్యాక్టరీ వద్దు అంటూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు చలమల్ల లింగారెడ్డి, సంగిశెట్టి సుదర్శన్, పోషబోయిన మల్లేశం, పులి బిక్షం, పబ్బు వెంకటేశం, సంకబుడ్డి వెంకటేశం, వంగాల యాదయ్య, బైరు రాందాస్, మందడి నర్సిరెడ్డి, నక్క మల్లయ్య, పండుగ ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యం, పర్యావరణాన్ని దెబ్బతీసే సిమెంట్ పరిశ్రమ మాకొద్దు

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

జానావాసాల మధ్య సిమెంట్ పరిశ్రమ వల్ల ప్రజారోగ్యం, పర్యావరణాన్ని దెబ్బతీసే సిమెంట్ మాకొద్దని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ అన్నారు.ఈవిషయమై రాష్ట్ర ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ రాశామని తెలిపారు. ఈనెల 23న ప్రజాభిప్రాయ సేకరణ రామన్నపేటలో నిర్వహిస్తున్నారన్నారు. జనావాసాల మధ్య నెలకొల్పే ఈ పరిశ్రమను అన్ని రాజకీయ పార్టీలు విద్యావంతులు అన్ని తరగతుల ప్రజలంతా ఐక్యంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ప్రజారోగ్యం పర్యావరణం పశుసంపదకు తీవ్ర నష్టం చేస్తున్నదని ఈ పరిశ్రమను తమ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు.పరిశ్రమ నెలకొల్పే ప్రాంతానికి అతి సమీపంలో ప్రజలు స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు.వ్యవసాయ భూములు వరి, పత్తి పండించే రైతులు పశుసంపదపై ఆధారపడే పాడి రైతులు వందలాది మందికి జీవన ఉపాధి



కల్పించే మూసీ కాలువలు ఉన్నాయన్నారు.ఈ పరిశ్రమ నుండి వెలువడే దుమ్ము ధూళి ప్రజారోగ్యాన్ని పంట పొలాలను పర్యావరణాన్ని నష్టపరుస్తుందని తెలియ జేశారు. ఏ పరిశ్రమనైనా అభివృద్ధికి ఉపయోగ పడాలి కానీ ప్రజా వినాశనాని కోరుకోవద్దని తెలిపారు. రామన్నపేట ప్రాంతంలో ఈ పరిశ్రమను అనుమతించకూడదని సీఎంకు విజ్ఞప్తి చేశారు.



రోడ్డు ప్రమాదాలను నివారించాలి

● కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా నివారించగలిగితే మనుషుల ప్రాణాలు రక్షించడమే కాకుండా, కుటుంబాలను నిలబెట్టిన వారమవుతామని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు.మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాస్థాయి రోడ్డు భద్రతా సమావేశం నిర్వహించారు. జాతీయ ,రాష్ట్ర రహదారులు, అలాగే ఇతర రహదారులపై ప్రమాదాలు సంభవించేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను పోలీసు, ఇంజనీరింగ్ అధికారుల సంయుక్త బృందాలు తనిఖీ చేసి సమర్పించిన నివేదిక ఆధారంగా, ప్రత్యేకించి పోలీసు అధికారుల సూచనలను మేరకు సంబంధిత శాఖలు తక్షణ చర్యలు తీసుకోవాలని చెప్పారు.వర్షాల వల్ల గుంతలు పడిన అన్ని రహదారులను వెంటనే మరమ్మతులు చేయించాలని,అలాగే రహదారుల మలుపుల వద్ద ముళ్ళపొదలు, చెట్లకొమ్మల వల్ల ప్రమాదాలు సంభవించేందుకు ఆస్కారం ఉన్న వాటిని గుర్తించి తొలగించాలని సూచించారు. జాతీయ రహదారులపై అనధికారిక రోడ్డు క్రాసింగ్‌లను మూసివేయాలని, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే గ్రామాలలో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా అవగాహనాకార్యక్రమాలు నిర్వహించేందుకు షెడ్యూల్ తయారు చేయాలన్నారు.పోలీస్ కళాజాతా, డీపీఆర్ఓ కళాజాతా ద్వారా ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని ,కళాజాతాతో పాటు, మెడికల్ బృందం ,పోలీస్, రెవెన్యూ ఇతర బృందాలతో గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులపై తోపాటు, ఇతర రహదారులపై జరిగే రోడ్డు ప్రమాదాలపై సైతం రహదారుల అసిస్టెంట్ ఇంజనీర్లు, సబఇన్స్పెక్టర్లు కలిసి పనిచేయాలన్నారు .15 రోజుల్లో వర్షాల కారణంగా దెబ్బతిన్న ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రోడ్ల గుంతలు పూడ్చడం,ముళ్ళపొదలు ,చెట్ల కొమ్మలు తొలగించడం పూర్తి చేయాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు.ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ,జాతీయ రహదారుల ఇంజనీరింగ్ అధికారులతో అన్ని రహదారులపై తనిఖీ నిర్వహించి ప్రమాదాలు సంభవించేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను గుర్తించామన్నారు.గుర్తించిన ప్రదేశాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, సబ్ ఇన్స్పెక్టర్ల సహకారంతో స్పీడ్‌బ్రేకర్లు, లైట్లు, స్టాపర్స్, రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, వీటన్నింటిని ఏర్పాటు చేసిన తర్వాత ప్రమాదాల సంఖ్య తగ్గిందని తెలిపారు.తనతోపాటు, అడిషనల్ ఎస్పీ,డీఎస్పీలు ప్రమాదాలు ఎక్కువగా సంభవించేందుకు అవకాశమున్న మండలాలను దత్తత తీసుకొని పనిచేస్తున్నామని తెలిపారు.ఇక్కడ మంచి ఫలితాలు వచ్చినందున మరో ఐదు మండలాలను ఎంపిక చేసుకొని పని చేస్తామన్నారు.రానున్న రెండేండ్లలో జిల్లా మొత్తం కవర్ చేయడం ద్వారా బ్లాక్‌స్పాట్స్‌లో ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.ఆర్ అండ్‌బీ,పంచాయతీరాజ్, ఇతర శాఖల ఇంజనీరింగ్ అధికారులు రోడ్లపై ముళ్లపొదలు,చెట్ల కొమ్మల వల్ల ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్నవి గుర్తించి వాటిని తొలగించాలన్నారు.అవసరమైన చోట వెలుతురు ఉండేలా స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని, ప్రమాదాలు సంభవించినప్పుడు తక్షణమే చికిత్స అందించి ప్రాణాలు కాపాడేందుకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా అవగాహన, ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.కాగా పోలీస్, రహదారుల ఇంజనీరింగ్ అధికారులు సంయుక్త తనిఖీల సందర్భంగా గుర్తించిన బ్లాక్‌స్పాట్స్‌పై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ ఎస్ఈ సత్యనారాయణరెడ్డి, ఆర్డీఓ లావణ్య, పోలీసు అధికారులు, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, జాతీయ రహదారుల సంస్థ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలి

● సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేశ్

నవతెలంగాణ-మిర్యాలగూడ



మున్సిపల్ కార్మికుడు పోగుల సైదులు(35) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. అతనికి భార్య ఒక సంవత్సరం గల పాప ఉన్నది. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించి కుటుంబ సభ్యులను సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. భార్యకు మున్సిపాలిలో ఉద్యోగం ఇవ్వాలన్నారు. పరామర్శించిన వారిలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు కార్మికులు తదితరులున్నారు

మంత్రి వెంకట్‌రెడ్డిని కలిసిన త్రిబుల్ ఆర్ బాధితులు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని హైదరాబాదులో ఆయన స్వగృహంలో కలిసి చౌటుప్పల్, భువనగిరి,రాయగిరి, గజ్వేల్ త్రిబుల్ ఆర్ భూనిర్వాసిత రైతులు,ప్లాట్ ఓనర్స్ వందలాది మంది రైతులు మంగళవారం కలిశారు.ఈ సందర్భంగా నార్త్ సైడ్ త్రిబుల్‌ఆర్ అలైన్మెంట్‌ను ఓఆర్ఆర్ నుండి 28 కిలోమీటర్లకు పరిమితం చేశారన్నారు.తద్వారా చౌటుప్పల్,భువన గిరి,రాయగిరి, గజ్వేల్ మున్సిపాలిటీలు రెండు మూడు భాగాలుగా విడిపోతున్నాయని పేర్కొన్నారు. 40 కిలోమీటర్లకు అలైన్మెంట్ మార్చితే మున్సిపాలిటీలు విడిపోకుండా గ్రామీణ ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతాయని, మున్సిపాలిటీల లోని భూముల బహిరంగ మార్కెట్ వాల్యూ సుమారుగా 2-5 కోట్లు, హెచ్ఎండిఏ ప్లాట్లు గజానికి సుమారుగా 20వెలు ఉండగా, ప్రభుత్వం మాత్రం నష్టపరిహారం ఎకరాకి 20 నుంచి 30 లక్షలు, హెచ్ఎండి ప్లాట్లలో గజానికి 5-6 వేలు వరకే ఇస్తామంటున్నారని తెలిపారు.గతంలో ఈ మూడు ప్రాంతాల రైతులు తమ భూములను ప్రభుత్వ ప్రాజెక్టులు అయిన నేషనల్ హైవేల కోసం, విద్యుత్ స్తంభాల కోసం మరియు నీటి కాలువల కోసం కోల్పోయామని ఇప్పుడు త్రిబుల్‌ఆర్ వలన ఉన్న కాస్త భూమి కోల్పోతున్నామని తెలిపారు.సౌత్ సైడు త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ఓఆర్ఆర్ నుండి 40 కిలోమీటర్లకు చేస్తున్నట్లుగా నార్త్ సైడ్ అలైన్మెంట్ ను కూడా శాస్త్రీయబద్ధంగా 40 కిలోమీటర్లకి మార్చి రైతులకు న్యాయం చేయాలని కోరారు.స్పందించిన మంత్రి తన చేతిలో ఏం లేదని,అంతా సీఎం రేవంత్‌రెడిడ చూసుకుంటారని, సీఎం తనను కూడా పిలవడం లేదన్నారు.వెళ్ళిపోయారు. గతంలో ఎమ్మెల్యే కాకముందు మంత్రి కాక ముందుకు రోడ్డును మారిపిస్తారని ఈ అలైన్మెంట్ అన్యాయమని అన్న మంత్రి ఇప్పుడు దీనిపైన స్పందించకపోవడం బాధాకరమైన విషయం అని వాపోయారు. ఆ తర్వాత బాధిత రైతులు మాట్లాడుతూ పొద్దున్నే నాలుగు గంటలకు లేచి ఊర్ల నుండి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలవడానికి వస్తే సరిగ్గా స్పందించకుండా బాధ్యతారహితంగా వెళ్లిపోయాడని, ,న్యాయం చేయలేని మంత్రి మాకేందుకని, వెంటనే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-అర్వపల్లి



సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సోమవారం మండలంలో ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఆయన పాఠశాలలో పిల్లల బోధించే అంశాలను వచ్చిన పుస్తకాలను గ్రామ పంచాయతీలు జరుగుతున్న పనులను ప్రారంభించిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఇలా ఒక్కొక్కటి మండలంలో సందర్శించి స్వయంగా ఒక్కొక్క శాఖను జరుగుతున్న పనితీరును పనిచేసిన సిబ్బంది వివరాలను ప్రతి ఒక్కటి వివరాలను పరిశీలిస్తూ పై అధికారులు ఫోన్ చేస్తూ ఏ ఒక్కచోట తప్పు జరిగితే క్షమించేది లేదని అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సక్రమంగా సేవలను అందించాలని సూచించారు.

ముందుగా తిమ్మాపురం గ్రామంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గ్రామ పంచాయతీని కలెక్టర్ పరిశీలించి రికార్డును పరిశీలిస్తూ సిబ్బంది వివరాల తెలుసుకున్నారు. అనంతరం ఆయన మండల కేంద్రంలోని ప్రారంభించిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఏర్పాటు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి తో రికార్డులను పరిశీలించారు. విష జ్వరాలు సమీపిస్తున్న దృశ్య ప్రజలకు ఆరోగ్యపరంగా ఎటువంటి ఇబ్బందులు కలకూడదన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల సందర్శించారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి భోజనం ఎలా ఉందని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. డిఈ ఒక ఫోన్ చేసి అరవపల్లి మండలంలో ఎన్ని పుస్తకాలు అందాయి ఎంత మంది విద్యార్థులు ఉన్నారు పూర్తిగా పిల్లలకు అసలు పుస్తకాలు వచ్చాయా లేదా వివరాలను అడిగి. అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి టీచర్లతో పిల్లల వివరణల రోజువారీగా అందిస్తున్న ఆహారంను పరిశీలించారు. తాసిల్దార్ కార్యాలయంలో సందర్శించి తహసీల్దార్ తో భూమికి సంబంధించిన వివరాలను సిబ్బందిని అందని పిలిచి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ జె శ్రీనివాసులు ఎంపీడీవో పవన్ కుమార్ మండల వ్యవసాయ అధికారి గణేష్ వైద్యాధికారి నగేష్ నాయక్ ఏ ఈ ఓ మహేష్ ఈవోలు శోభారాణి సత్యం పంచాయతీ కార్యదర్శులు నాగయ్య అంగన్వాడీ టీచర్లు వివిధ పాఠశాల చెందిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ సమాజ శ్రేయస్సుకు పాటుపడాలి: డీఎస్పీ

నవతెలంగాణ-సూర్యాపేట



సమాజంలో ప్రతి ఒక్కరూ సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని డీఎస్పీ జి.రవి కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక ఐపిసి ప్రార్థన మందిరంలో యువత చెడు వ్యసనాలపై నిర్వహించిన బైబిల్ ఆధారిత కౌన్సిలింగ్ లైఫ్ ఛాలెంజ్ సెమినార్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. యువతను సన్మార్గంలో నడిపించేందుకు సెమినార్ దోహదపడుతుందని అభినందించారు. భారతదేశంలో మత్తు పదారర్థములకు బానిసలై 19శాతం యువకులు, 8శాతం మహిళలు విచ్చలవిడిగా మత్తు పదార్థములు, డ్రగ్స్, మద్యం, గంజాయి, గుట్కా సేవిస్తూన్నారని వీటి ద్వారా 60శాతం నుండి 70శాతం వరకు గృహహింసలు, విద్యార్థులలో సెల్ ఫోన్‌లకు బానిసలై అశ్లీల దృశ్యాలు చూస్తూ, వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసికుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల ట్రైనింగ్ కో-ఆర్డినేటర్‌లు బిషప్ రెవ డా. యం. టైటస్ నిర్మల్ కుమార్, యస్. క్రాంతి కుమార్ లు వ్యసనాలతో పోరాడే వారికి సహాయం చేద్దామా.. దేశ యువతను కాపాడుకుందాం అనే ఆలోచన తో ఒక దిన సెమినార్ నిర్వహించడం అద్భుతమైనదని కొనియాడారు.జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో పాస్టర్స్ గౌరవ సలహాదారులు రెవ. డా. పి. జాన్ మార్క్, పాస్టర్ ఇంజమూరి గాబ్రియేల్, పాస్టర్ సిహెచ్. శ్యామ్ ప్రసాద్, బిషప్ ముల్లంగి జాకబ్ రాజు, రెవ. డా. జలగం జేమ్స్, రెవ. డా. బొక్క ఏలీయా రాజు, రెవ. డా. పంది మార్కు, పాస్టర్ కొండేటి లాజర్, పాస్టర్ ఉటుకూరి రాజు, పాస్టర్ గుంటూరు బాబు రావు పాల్గొన్నారు.

విప్లవానికి ఊపిరిలూదిన ఘన చరిత్ర ప్రజానాట్యమండలి

● ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే.శ్రీనివాసు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



దేశంలో, రాష్ట్రంలో జరిగిన అన్ని ప్రజా ఉద్యమాలకు వెన్నుదన్నుగా నిలిచి, ఉద్యమాలకు ఊపిరి లూధిన ఘన చరిత్ర ప్రజానాట్యమండలిది అని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయం బొమ్మగాని ధర్మ బిక్షం భవన్‌లో జరిగిన జిల్లా ప్రజానాట్యమండలి ఆఫీసు బేరర్స్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ...ప్రజల కొరకు పాటుపడే కళాకారులను తయారుచేసింది ప్రజానాట్యమండలి అని,, నిరంతరం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించి నూతన కళారూపాలు తయారుచేసి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా ప్రజా కళాకారులు రేయింబవళ్లు శ్రమిస్తున్నారని ఆయన అన్నారు.అందువల్ల ప్రజా కళాకారుల సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలని 50 సంవత్సరాలు నుండిన ప్రజా కళాకారులకు నెలకు 5వేల రూపాయల పెన్షన్లు అందించాలని అన్ని మండల కేంద్రాలలో ఓపెన్ ఆడిటోరియాలు నిర్మించాలని కళాకారులందరికి ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించాలని, కళాకారులందరికి డిజిటల్ హెల్త్ కార్డులు ఇచ్చి 10 లక్షల రూపాయల వరకు నాణ్యమైన ఉచిత వైద్యం అందించాలని ఆయన ప్రధానంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి సూర్యాపేట నిర్మాణ బాధ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు సూర్యాపేట పట్టణ సిపిఐ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల మల్లయ్య, ప్రజా కళాకారులు శ్రీకాంత్ నన్నేపంగఉపేందర్, గురు స్వామి స్వరూప పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం, ఉత్సాహం చైతన్యం

● ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



మహాత్మాగాంధీ విశ్వ విద్యాలయానికి అంతర విశ్వవిద్యాలయాల టైక్వాండో పోటీల్లో ప్రాతినిధ్యం వహించే క్రీడాకారుల ఎంపిక మంగళవారం స్పోర్ట్స్ బోర్డ్ వేదికగా నిర్వహించారు. వివిధ కేటగిరీలో బాల బాలికల ఇరువురిని ఎంపిక చేసినట్లు స్పోర్ట్స్ సెక్రటరీ డా హరీష్‌కుమార్ జాబితా విడుదల చేశారు. పురుషుల 54 కేజీలు - ఎన్ రాజేష్ కుమార్ జోనా కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, 58 ఎనిమిది కేజీల్లో పి.వినయ్‌కుమార్ నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల, 63 సాయిరాం జోన కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, 68 హేమంత్ కుమార్ ఎంఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, 74 కేజీల్లో మత్స్యగిరి శ్రీ నవభారత్ భువనగిరి, 80 కేజీల కేటగిరిలో ప్రణీత్ కుమార్ లు. బాలికల విభాగంలో 46 కేజీల కేటగిరీలో సరయు జొన్న కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, 49 కేజీల - అమూల్య ఎం ఎం ఆర్ కళాశాల, 53 కేజీలు అమూల్య ఆర్మీ డిగ్రీ కళాశాల భువనగిరి, 62 కేజీలు సుష్మ ఆర్మీ డిగ్రీ కళాశాల భువనగిరి ఎంపికైనట్లు సెక్రటరీ తెలిపారు. వీరు శ్రీ గురునానక్ దేవి విశ్వవిద్యాలయం అమృతసర్ వేదికగా నవంబర్ 6 నుండి 9 వరకు పురుషులకు, నవంబర్ 12 నుండి 15 వరకు మహిళలకు జరగనున్న పోటీల్లో ఎంజీయూకు ప్రాతినిధ్యం వహించనున్నారు.క్రీడాకారుల ఎంపిక అనంతరం ఉపకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ క్రీడలు ఉత్సాహం, మానసిక, ఉత్తేజానికి, స్నేహభావానికి ఉపకరిస్తాయన్నారు.విశ్వవిద్యాలయంలోని అధునాతన క్రీడా ప్రాంగణాన్ని ఉపయోగించుకొని విద్యార్థులు శారీరక మానసిక ఆరోగ్యంతో మంచి పౌరులుగా మలుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలవాలరవి, స్పోర్ట్స్ సెక్రెటరీ డా హరీష్‌కుమార్, డా మురళి, డా శ్రీనివాసరెడ్డి, రెడ్యానాయక్ తదితర అధ్యాపకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

'హమాలీ కార్మికులకు అన్యాయం చేయొద్దు'

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఎఫ్సీఐలో పనిచేసే నాన్ డిపిఎస్ కార్మికులకు అన్యాయం చేయవద్దని ఎఫ్సీఐ కార్మికులు విజయ్ శంకర్ రావు, రామారావు, బిక్షం రెడ్డి, శంకర్, మౌలా కోరారు. మంగళవారం స్థానిక ఎఫ్సీఐలో హమాలీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎఫ్‌సిఐలో పనిచేసే సుమారు 500 మంది కార్మికులు సొసైటీగా ఏర్పడి హమాలి పని చేసుకుంటూ ఉపాధి పొందుతున్నామని 2003 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం 260 మందిని డిపిఎస్ కింద తీసుకోవడంతో ఆనాడు అందరి కార్మికుల సమక్షంలో జరిగిన ఒప్పందం ప్రకారం కార్మికులు సహకారంతో కొనుగోలు చేసిన భూమిని నాన్ డిపిఎస్ కార్మికులకు ఇచ్చే విధంగా ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్న డిపిఎస్ కార్మికులను బదిలీలో భాగంగా ఇటీవల చర్లపల్లి ఎఫ్సీఐకు బదిలీ చేశారని చెప్పారు. అక్కడ విధులు నిర్వహించేందుకు ఇష్టం లేని డిపిఎస్ కార్మికులు నాన్ డీపీఎస్‌కు ఇచ్చిన భూమిపై ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. కార్మికులు కొనుగోలు చేసిన ఆ భూమిపై డిపిఎస్ కార్మికులకు ఎలాంటి హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు శంకర్, రవి, చిన్న, చందర్, బాల, కృష్ణ, శంకర్, శత్రు, దీప్లా, బిల్లు, బుజ్జమ్మ లలిత, రంగమ్మ, సైదమ్మ కమిలి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నాంపల్లి:మండలంలోని బండతిమ్మాపురం గ్రామానికి చెందిన తోణుకునూరి అలివేలు కు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు అయిన రూ.57 వేల చెక్కును సుంకిశాల మాజీ సర్పంచ్ బాషిపాక రామన్న ఆమె కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మాద లచ్చయ్య, బుడిగపాక గోవర్ధన్, కలకొండ వెంకటయ్య, కొత్తగొల్ల శ్రీరాములు, పల్లపు శోభన్ బాబు, తోనుకోనురి నరేష్, హరీష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | అక్టోబర్ 23, 2024 | www.navatelangana.com

నిరంతరం పేదల పక్షాన నిలబడేది కమ్యూనిస్టు పార్టీ

● వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రెమిడీయాల రాజు

నవతెలంగాణ-చిలుకూరు

నిరంతరం పేద ప్రజల పక్షాన నిలబడేది కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రెమిడీయాల రాజు అన్నారు. మంగళవారం మండలంలోని జెర్రీ పోతుల గూడెం గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్త కోరట్ల శ్రీను కమ్యూనిస్టు పార్టీ కార్యకర్త చనిపోవడంతో ఆ కుటుంబానికి రూ.5 వేల నగదును అందించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ కోరట్ల శ్రీను నిరంతరం కమ్యూనిస్టు పార్టీ కోసం కార్యకర్తల కోసం పేద ప్రజల కోసం నీతి నిజాయితీగా పని చేసిన వ్యక్తి ఆయన మృతి చెందడంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు లోను కాకుండా ఉండేందుకు జెర్రీపోతుల గూడెం గ్రామ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నగదను అందించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో రామ్ శెట్టి కోటయ్య కొరట్ల రాంబాయమ్మ దండు రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు, ఉద్యోగుల పెండింగ్ డీఏలు ఇవ్వాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

ఉపాధ్యాయులు, ఉద్యోగుల పెండింగ్ డీఏలు ఇవ్వాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య డిమాండ్ చేశారు.నల్లగొండ -వరంగల్ -ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మండల వ్యాప్తంగా ఆ సంఘం ఆధ్వర్యంలో ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగుల పెండింగ్ డీఏలను విడుదల చేయాలని కోరారు.ఆర్థిక పరమైన పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలనీ, ప్రభుత్వ విద్యా రంగంలోని వివిధస్థాయిలలో గల పోస్టులను భర్తీ చేయాలని కోరారుకామన్ సర్వీస్ రూల్స్ రూపొందించి పర్యవేక్షణ అధికారుల పోస్టులను భర్తీ చేయాలని కోరారు.ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్సీగా మరోసారి అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల యాదయ్య, మోడల్ స్కూల్స్ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిల్వర్ మహేష్, సీనియర్ నాయకులు పి.సుదర్శన్‌రెడ్డి, డీవీ.రుషి, పి.భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఏం అభివృద్ధి చేసిందో చెప్పాలి



● సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుల తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

పదేండ్ల నుండి బీజేపీ దేశ ప్రజలకు ఏమి అభివృద్ధి చేసిందో చెప్పాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం నార్కట్‌పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో ఆపార్టీ గ్రామ శాఖ 15వ మహాసభ దండు రవి అధ్యక్షతన వినాయకగార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు.మోడీ భారతదేశానికి కీర్తి ప్రతిష్ట తెచ్చే విధంగా ఏం చేశారో చెప్పాల న్నారు.రైతులు పండించిన పంటకు గిట్టుబాటుధర ప్రకటించాలని, వ్యవసాయరంగంలో 60 లక్షల కోట్ల రూపాయలు ఆదాయం మోడీ ప్రభుత్వం అకౌంట్‌లో ఉందన్నారు.నల్లచట్టాలకు వ్యతిరేకంగా 370 రోజులు రైతులు ఢిల్లీలో ధర్నా నిర్వహించారని, ఆ పోరాటంలో రైతులు 700 మంది మరణించారని గుర్తు చేశారు.ఆ పోరాటంలో రైతులు విజయం సాధించారని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు పెద్దపీట వేస్తుందని బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత 80 కార్మిక చట్టాలను రద్దు చేశారని రద్దు చేయడం వలన కార్మికులకు పూర్తిగా నష్టం జరుగుతుందని చెప్పారు.ఎస్బీసీని ప్రయివేట్ శక్తులకు కట్టబెట్టడం రైల్వే రంగాన్ని 47శాతం ప్రయివేట్ వ్యక్తులకు కట్టబెట్టడం 27 రకాల ప్రభుత్వ బ్యాంకులను కార్పొరేట్‌లో విలీనం చేయడం యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు ఇవ్వలేదన్నారు.దేశంలో హిందూ,ముస్లిముల మధ్య చిచ్చు పెడుతున్నారని,ఎస్సీ, ఎస్టీ,మైనార్టీలపై, మహిళలపై దాడులు పెరిగాయన్నారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానం పెడరల్ రాజ్యాంగ విరుద్ధమని అంబానీ, ఆదాని ఆదాయం పెరిగిందన్నారు.ఇజ్రాయిల్ పాలస్తీనా ప్రజలపై జరిగే దాడులు ఆపాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, చింతపల్లి బయన్న, కుమ్మరిశంకర్, దండు శంకర్, అంతటి సత్యనారాయణ, దండు శంకరయ్య, బొల్లెదు సైదులు, చలపతిరెడ్డి, శ్రీను, హుస్సేన్, భాష, ఎనుగుల శంకర్, నంద్యాల నర్సిరెడ్డి,మాదగోని సైదులు, శాఖ సభ్యులు పాల్గొన్నారు

విద్యార్థి దశ చాలా కీలకమైనది

● కలెక్టర్ హనుమంతు కే. జెండగే

నవతెలంగాణ-రాజపేట



విద్యార్థి దశ కీలకమైందని, ప్రతి ఒక్కరూ విద్య పై దృష్టి సారించాలని అందుకు ప్రతి ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా కృషి చేయాలని కలెక్టర్ హనుమంతు కె.జెండగే అన్నారు.మంగళవారం రాజపేట మండలం పాముకుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కాషాగూడెంలోని ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.కలెక్టర్ పాఠశాలలను సందర్శించి పరిసరాలను పరిశీలించారు.పాఠశాల లోని మౌలికవసతుల ఏర్పాట్లు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా చేపట్టిన పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పాఠశాల పరిధిలో నీరు వృధా కాకుండా ఇంకుడు గుంతను ఏర్పాటు చేయాలన్నారు.పరిసర ప్రాంతాలలో ఉన్న పిచ్చిమొక్కలను తీసి వేయాలన్నారు.పరిసరాలను పరిశు భ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలోని ఆరవ, నాలువ తరగతి చదు వుతున్న విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసాన సామర్థ్యాలను పరీక్షించారు.హిందీ పాఠ్య పుస్తకంలోని పేరాను పిల్లలతో చదివించారు. పాఠశాలలో చదువుకునే పిల్లల అందరికి స్కూల్ యూనిఫామ్ అందిచడం జరిగిందా అని అడిగి తెలుసుకున్నారు.మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం అందించాలన్నారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులకు మంచి రుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు.పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచాలన్నారు. మండలంలోని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఉపాధ్యాయుల సంఖ్య వివరాలను ఎంఈఓ చందా రమేష్ ద్వారా అడిగి తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాలల నిర్వహణ పట్ల, ఎంఈఓ చందా రమేష్ పర్యవేక్షణ పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం కాషాగూడెం లోని అంగన్వాడీ సెంటర్ ను సందర్శించి పిల్లల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించి,బియ్యం, పాల పాకెట్స్, కోడిగుడ్ల నిల్వలను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రానికి ప్రతి పిల్లలు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా అంగన్వాడీ టీచర్ చూడాలన్నారు.పూర్వ ప్రాథమిక విద్య వర్క్‌బుక్‌ను పరిశీలించి, చిన్నారుతో ముచ్చటించారు.బాల్య దశ లోనే చిన్నారులకు సులభతరంగా అర్థమయ్యే విధంగా విద్య ను అందించాలన్నారు.పౌష్టిక ఆహారం లోపం ఉన్న విద్యార్థులను గుర్తించి పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు.కేంద్రంలోని పిల్లలకు ఆట, పాటలు నేర్పించాలన్నారు. మంచి విద్యా బుద్ధులు నేర్పించాలని అంగన్వాడీ టీచర్ కు సూచనలు చేశారు.అంగన్‌వాడీ కేంద్రంలోని బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తున్నారా ..లేదా? అనేది అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దామోదర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారిని నాగవేణి, మండల విద్యాధికారి చందా రమేష్, అంగన్వాడీ టీచర్ కృష్ణవేణి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ల వృద్ధి కొరకే మూసీ ప్రక్షాళన

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



కార్పొరేట్ సంస్థల అభివృద్ధి కొరకే మూసీ ప్రక్షాళనను ప్రభుత్వం చేపడుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ విమర్శించారు.ఆలేరు మండల కేంద్రంలో పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ అధ్యక్షతన పట్టణ మహాసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఇండ్లను కూల్చుతూ ఆ స్థలాన్ని కార్పొరేట్‌కేఅప్పగించే చర్యగా ,రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశం కనబడుతుందన్నారు.మూసీప్రక్షాళనను స్వాగతిస్తున్నామని, ప్రక్షాళనకు అఖిలపక్షాల కమిటీ సభ్యులను పిలవాలని సూచించారు.మూసీశుద్ధికి సుమారు రూ.69 వేల కోట్ల వ్యయం అవుతుందని, మరో మారు 1,40,000 కోట్లు అంటున్నారని చెప్పారు. మూసి శుద్ధి కొరకు గోదావరి నీళ్ల తెచ్చే ప్రయత్నం కనబడుతుందన్నారు.మూసీ ప్రక్షాళన విషయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి మరో పథకం పేరుతో పనిచేశారని గుర్తు చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒకలా , ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లండన్ ,దుబాయ్, దావోస్‌లలో నది చూసి వచ్చారని చెప్పారు. పేదలఇండ్లు కూల్చివేసి, స్థలం స్టార్ హెూటల్ నిర్మాణానికి, కార్పొరేట్లకు కట్ట పెట్టేందుకు. చూస్తున్నారని చెప్పారు. కేవలం హైదరాబాద్ పరిసర ప్రాంతం 20 కిలోమీటర్ల గురించే మాట్లాడుతున్నారని, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మూసీ బాధితుల గురించి మాట్లాడలని హితవు పలికారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా మూసీ నది కారణంగా లక్షలాది కుటుంబాలు అనారోగ్యం బారిన పడ్డాయని, పండించిన పంట మందులమయంగా మారిందన్నారు.ఈ మహాసభలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజ్,పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్,జిల్లా కమిటీ సభ్యులు జయరాములు, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్,మండల కార్యదర్శి దుపటి వెంకటేశ, పట్టణ సిపిఎం నాయకులు మొరగాడి రమేష్ , గనగాని మల్లేష్, వడ్డేమాన్ బాలరాజ్, బొప్పిడి యాదగిరి, రాజేష్, కాసుల నరేష్ ,భువనగిరి గణేష్,ప్రజా సంఘాల నాయకులు వడ్డేమాన్ విప్లవ్, మాదాని నవీన్ ,కందుల నాగరాజు, సాయిని కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు మృతి

● నివాళులర్పించిన సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి మల్లు నాగర్జున్‌రెడ్డి

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండలం నారాయణగూడెం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు నారాయణ రాఘవరెడ్డి(68) మంగళవారం అనారోగ్యంతో మరణించగా ఆయన అంత్యక్రియలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి సీపీఐ(ఎం)లో ఉంటూ తుది శ్వాస విడిచే వరకు రాఘవరెడ్డి పార్టీ బలోపేతం కొరకు నిర్విరామ కృషి చేశాడని తెలిపారు. ఆయన మరణం పార్టీకి చాలా నష్టమన్నారు. స్మశాన వాటికలో రాఘవరెడ్డి మృతదేహంపై ఎర్రజెండా కప్పి పూలమాలవేసి సంతాపం తెలిపారు. ఈ అంత్యక్రియల్లో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, నాయకులు శేఖర్, సంకరమద్ది ఇంద్రారెడ్డి, నాగిరెడ్డి, శ్రవణ్ రెడ్డి, షేక్ సైదులు, జహంగీర్, ధనియాకుల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తూముల సురేష్ రావు, నాయకులు నారాయణ ప్రవీణ్ రెడ్డి, మండలి పిచ్చయ్య, బీఆర్ఎస్ నాయకులు నాతాల జానకి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ మండలి మల్లయ్య, అడ్వకేట్ నారాయణ పిచ్చిరెడ్డి, సంకరమద్ది నిరంజన్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

పర్యాటక ప్రాంతాలపై కేంద్ర మంత్రి ప్రశంసలు



● టీజీటీడీసి చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణలో అద్భుతమైన పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ప్రశంసించారని తెలంగాణ పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ నాగార్జునసాగర్‌లో నిర్మించిన బుద్ధవనం, బౌద్ధ వారసత్వ థీమ్ పార్క్ పై పాట్నాలో జరుగుతున్న ట్రావెల్ ట్రేడ్ ఫేర్ లో ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలను మంగళవారం కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ప్రారంభించారు.ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ బుద్ధవనానికి ప్రాధాన్యత నిస్తూ రామప్ప దేవాలయం, గోల్కొండ కోటల ఛాయాచిత్రాల తో ఏర్పాటు చేసిన స్టాల్ ను షెకావత్ ప్రారంభించారని పేర్కొన్నారు. తెలంగాణలో అద్భుత పర్యాటక స్థావరాలు ఉన్నాయని, తెలంగాణను ప్రపంచస్థాయి పర్యాటక స్థావరంగా అభివృద్ధి చేయడానికి తగు సహకారాన్ని అందిస్తానన్నారని రమేష్ రెడ్డి చెప్పారు. బుద్ధవనం ప్రత్యేకతలు గురించి బుద్ధవనం బౌద్ధ కన్సల్టెంట్ డా. ఈమని శివనాగిరెడ్డి వివరించగా కేంద్రమంత్రి ఆసక్తిగా విన్నారు. కేంద్ర మంత్రిని పర్యాటక సంస్థ చైర్మన్ బుద్ధవనాన్ని, ప్రముఖ పర్యాటక స్థావరలను సందర్శించాలని ఆహ్వానించగా ఆయన సానుకూలంగా స్పందించారని, తెలంగాణ పర్యాటక ప్రాజెక్టుపై చర్చించటానికి తనను ఢిల్లీకి రమ్మన్నారని రమేష్ రెడ్డి తెలిపారు.

అర్హులైన పేదలందరికీ ఇండ్లు, స్థలాలు ఇవ్వాలి

● నూతన పట్టణ కార్యదర్శిగా దండెంపల్లి సత్తయ్య

నవతెలంగాణ-క్లాక్‌టవర్



అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి ఇండ్లు, స్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం డిమాండ్ చేశారు.మంగళవారం సుందరయ్య భవన్‌లో ఆ పార్టీ పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు.నెల రోజులుగా నల్గొండ పట్టణంలోని 20 శాఖల మహాసభలు నిర్వహించుకుని ఆదివారం నల్గొండ పట్టణ మహాసభ ఘనంగా నిర్వహించామన్నారు.సభలో నల్గొండ పట్టణంలో ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను గుర్తించి పలు తీర్మానాలు చేసి పోరాటాల కార్యాచరణ రూపొందించామన్నారు.నల్లగొండ పట్టణంలో ఇండ్లు లేని పేదలు వేలాదిమంది ఉన్నారని ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి 120 గజాలు స్థలం ఇచ్చి ,కేంద్రం ఐదు లక్షలు, రాష్ట్ర 5 లక్షలు మొత్తం పది లక్షలు రూపాయలు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. 1994లో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి ఉన్న కాలంలో పేదలకు అనేక కాలనీలు నిర్మించారని గుర్తు చేశారు.ఆ తర్వాత ఇండ్లు కానీ, ఇంటి స్థలం కానీ ఇవ్వడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. తక్షణమే పట్టణంలో నిర్మించిన 552 ఇండ్లకు మౌలిక సదుపాయాలు కల్పించి లాటరీ ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు అందజేయాలని డిమాండ్ చేశారు.నలగొండ పట్టణం నడిమధ్య నుండి వెళుతున్న 565 జాతీయ రహదారి నిర్మాణం ఆప్షన్ త్రి రద్దుచేసి ఒకటి లేదా రెండు ఆప్షన్స్ ప్రకారం నిర్మాణం చేసి పట్టణ విస్తరణ,అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు.జిల్లా కేంద్రంలో ఉన్న పానగల్‌ను లతీఫ్ సాబ్ గుట్టను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి తగిన నిధులు కేటాయించాలని కోరారు.పట్టణంలో అసంఘటిత కార్మికులకు పనుల కోసం అడ్డాలు ఏర్పాటుచేసి, మౌలిక సదుపాయాలు కల్పించాలనికోరారు. పట్టణంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కోసం ఐటీ టవర్‌కు అధికకంపెనీలు వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విలీన పంచాయతీలలో అభివృద్ధికి నోచుకోలేదని ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని, ఉపాధి హామీ చట్టాన్ని పట్టణాలకు విస్తరింపచేసి పేదలకు పని కల్పించాల్సిన అవసరం ఉందన్నారు .ప్రభుత్వ విద్య వైద్యం పేదలకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మౌలిక సదుపాయాలు కల్పించి అవసరమైన సిబ్బందిని నియమించాలని కోరారు.పట్టణంలో ఆగిపోయిన రోడ్డు విస్తరణ పనులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.సమస్యల పరిష్కారం కోసం మహాసభలో తీర్మానాలు చేశామని, ఉద్యమాలకు తగిన ప్రణాళికల రూపొందించుకున్నామని తెలిపారు.నూతనంగా నల్లగొండ పట్టణ కార్యదర్శిగా దండంపల్లి సత్తయ్యతో పాటు మరో 19 మంది పట్టణ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు.ఈ సమావేశంలో సీపీఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, అద్దంకి నర్సింహ,గాదె నర్సింహ, పాక లింగయ్య, గంజి నాగరాజు,కోట్ల అశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేయాలి

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యురాలు కందాల ప్రమీల

నవతెలంగాణ-కేతపల్లి



రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల అన్నారు. మంగళవారం కేతేపల్లి మండలం కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేశామని చెబుతున్నప్పటికీ అందరికీ అమలు కాలేదన్నారు.ఇంకా రుణమాఫీ కానటువంటి రైతులు చాలామంది రుణమాఫీ కోసం ఎదురు చూసామన్నారు.రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా రెండు కార్లకి ఇవ్వాలని, సన్నరకం ధాన్యంతో పాటు దొడ్డు రకం ధాన్యానికి కూడా బోనస్ చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చినవెంకులు,మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య, కోట లింగయ్య, వంగూరి వెంకన్న, పెరిక మల్లయ్య పాల్గొన్నారు.



గ్రామపంచాయతీ కార్మికులను పరిష్కరించాలి

నవతెలంగాణ- భువనగిరిఅర్బన్

గ్రామపంచాయతీ కార్మికులకు ఐడికార్డ్స్, ఇన్సూరెన్స్ కల్పించాలని గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు పైల గణపతి రెడ్డి దాసరి పాండులు అన్నారు. మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో భువనగిరిలోని సుందరయ్య భవన్‌లో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బందెల భిక్షం అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు.నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ముందు గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచి ప్రమోషన్లు కల్పిస్తానని సంవత్సరం కావస్తున్న అమలు చేయకపోగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు నెలల తరబడి వేతనాలు చెల్లించకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్నదన్నారు. గ్రామపంచాయతీ కార్మికులను వయస్సు ,పేరుతో, మల్టీ పర్పస్ విధానం పేరుతో అనేకమంది కార్మికులను తొలగించడానికి చూస్తున్నదనిన్నారు. ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మయూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం ఈశ్వర్, నాయకులు యాదగిరి ,ఐలయ్య, రాము, సిలివేరి రమేష్ ఎల్లయ్య, ఎల్లమ్మ, పుష్ప, హేమలత, బాలరాజు పాల్గొన్నారు.

రైతు భరోసాను వెంటనే ఇవ్వాలి

నవతెలంగాణ-వలిగొండ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాను వెంటనే రైతులకు అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. సోమవారం రాత్రి జాలు కాలువలో నిర్వహించిన సీపీఐ(ఎం)గ్రామ శాఖ మహాసభలో వారు మాట్లాడారు.ప్రభుత్వం రైతు భరోసాను ఇస్తానని ఎన్నికల్లో చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత నేడు రైతు భరోసా ఊసేఎత్తడం లేదని విమర్శించారు. పెట్టుబడి సాయం కింద వెంటనే రైతులందరికీ రైతు భరోసాను ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆపార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్ని అమలు చేయాలని కోరారు.మహిళలకు 2500 రూపాయలు వెంటనే ఇవ్వాలని, రుణమాఫీ కానీ రైతులందరికీ వెంటనే రుణమాఫీని చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో నాయకులు పబ్బు నారాయణ,నారిరామస్వామి,సిర్పంగి కిష్టయ్య,ఆకుల పరమేశ, మద్దెల మారయ్య, కళ్లెం భిక్షపతి, బడేసాబ్, కళ్లెంమారయ్య, శాఖ కార్యదర్శి బండమీది సుందరయ్య, నాయకులు బండమీది సత్తయ్య, ఆకుల రమేష్, ఆకుల రాజు,రాపోతు నవీన్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన శాఖ కార్యదర్శిగా ఆకుల రాజు, సహాయ కార్యదర్శిగా రాపోతు నవీన్‌లను ఎన్నుకున్నారు.

మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి డీఈఓ

నవతెలంగాణ-చండూరు

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనంపై, స్కూల్ ప్రధానోపాధ్యాయుడు పై వస్తున్న ఆరోపణలపై జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి తనిఖీ చేశారు.మధ్యాహ్నం భోజనం విషయంపై వంట చేసిన మహిళలు ప్రధానోపాధ్యాయుడిపై చేసిన ఆరోపణల గురించి నేరుగా విచారించి పూర్వాపరాలను పరిశీలించారు.పాఠశాల ఉపాధ్యాయ బృందంతో విచారణ చేసి జరిగిన విషయాలను తెలుసుకున్నారు.అనంతరం మధ్యాహ్న భోజన సమయంలో మెనూ ప్రకారం వంట చేస్తున్నారా..లేదా అని విద్యార్థులతో నేరుగా భోజన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. విచారణ జరిపిన అనంతరం మధ్యాహ్న భోజన సమస్య విషయంపై వారం రోజుల్లోగా 3- మెన్ కమిటీ ద్వారా సమస్యను పరిష్కారం చేయుటకు ఆదేశించారు.విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, మండల విద్యాధికారి ఊట్కూరు సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

'విద్యార్థుల విప్లవ సమాజానికి పునాది పీడీఎస్‌యూ'

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



1974లో చారిత్రాత్మక అవసరంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆవిర్భవించి విద్యార్థుల విప్లవ సమాజానికి పునాదిగా నిలిచిందని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ అన్నారు. మంగళవారం పిడిఎస్‌యూ 50 వసంతాల సందర్భంగా సూర్యాపేట పిడిఎస్‌యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 60 ఫీట్ నుండి కొత్త బస్ స్టాప్,శంకర్ విలాస్ సెంటర్ గాంధీ పార్కు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి సంఘాలే లేకపోతే ఆంధ్ర మహాసభ లేదన్నారు. వారి ఉద్యమాల్ని పల్లెటూర్లలో ప్రజలను చైతన్య పరిచయాన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి పి డి. ఎస్ యు మాజీ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, జిల్లా కార్యదర్శి ఎం. చందర్ రావులు మాజీ పిడిఎస్‌యూ నాయకులు బొడ్డు శంకర్, మాజీ జిల్లా కార్యదర్శి కునుకుంట్ల సైదులు, వెంకట్ యాదవ్,గుండు వెంకన్న, అరుణోదయ జిల్లా కార్యదర్శి ఉదయగిరి, డివిజన్ అధ్యక్షులు తడకమళ్ల నాగమల్లు, గండు నగేష్, సామా పాల్గొన్నారు.

నవతెలంగాణ

అనతి కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తి

నవతెలంగాణ-నకిరేకల్

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజలు అనతి కాలంలోనే అసంతృప్తితో ఉన్నారని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యానాల శంకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నోముల గ్రామంలో ఆ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అన్ని గ్రామాలలో ధాన్య కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల ధాన్యాలకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు యానాల శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి బుడిగ సైదులు, నాయకులు ఉప్పల నాగరాజు, రాచకొండ పెద్దులు, బాధిని యాదయ్య, భూపతి నాగేందర్ పాల్గొన్నారు.

డాక్టర్ అభయకు న్యాయం చేయాలని నిరసన

నవతెలంగాణ-ఆలేరుటౌను

డాక్టర్ అభయకు న్యాయం చేయాలని, దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ, ఆలేరు మండల కేంద్రంలో మంగళవారం ఐఎఫ్‌టీయూ సంఘం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ప్లకార్డులు చేతబూని నిరసన తెలియజేశారు. అక్టోబర్ 22 న ఇచ్చిన పెండౌన్ పోరాటానికి ఐఎఫ్‌టీయూ జాతీయ కమిటీ సంపూర్ణ మద్దతును తెలుపుతుందన్నారు. ఈ సందర్భంగా ఆలేరు ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ స్వప్న రాథోడ్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్దన్ మాట్లాడారు.డాక్టర్ అభయ కు న్యాయం ఆలస్యం అవ్వడం అంటే, అన్యాయం చేసినట్టేనన్నారు.అభయపై గ్యాంగ్ రేఫ్ ,మర్డర్ కు పాల్పడిన నేరస్తులను (దుర్మార్గులను) వెంటనే అరెస్టు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రజినీ,డాక్టర్ ప్రసాద్ రావు, స్వేత,డాక్టర్ రాహెల్,నర్సింగ్ స్టాఫ్ జి.మంజుల,ఎస్వి.సుజాత,స్వప్న,కవిత, హరినాయక్,నరసింగరావు, స్వరూప, బాలమణి, రవి,రాజు,సమీర్, మంద జయమ్మ,గణేష్‌రెడ్డి,రామలింగయ్య, ఏఐ కేఎంఎస్ జిల్లా నాయకులు ఇక్కిరి సహదేవ్,ఐఎఫ్‌టీయూ ం జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు, పీవైఎల్ జిల్లా ప్రధానకార్యదర్శి బేజ్జికుమార్, పీవైఎల్-పీడీఎస్‌యూ జిల్లా నాయకులు ఇక్కిరి శ్రీనివాస్, ఆర్.ఉదయ్,మామిడాల ప్రవీణ్, ఇరుగ దిండ్ల వెంకటేష్, పంజాల మురళి తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాల పెంపుతోనే నాణ్యమైన పరిశోధనలు

ఎంజీయూ ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నైపుణ్యాల పెంపుతోనే నాణ్యమైన పరిశోధనలు. జరుగుతాయని ఎంజీ యూనివర్సిటీఉపకులపతి ఆచార్య ఖాజాఅల్తాఫ్ హుస్సేన్. పేర్కొన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం , ఆధ్వర్యంలో మంగళవారం ఐసీఎస్ఎస్ఆర్ సహకారంతో సోషల్ సైన్సెస్ విభాగాలలో పరిశోధన పద్ధతులపై 10 రోజుల శిక్షణ తరగతుల కరపత్రాన్ని ఉపకులపతి తన కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకొని నాణ్యమైన పరిశోధనలు జరగాలన్నారు. డిసెంబర్ 12 నుండి 21 వరకు నిర్వహించే శిక్షణ తరగతులకు దేశవ్యాప్తంగా యుజిసి గుర్తింపు పొందిన సంస్థల్లో యువ అధ్యాపకులు , పరిశోధకులకు అవకాశం కల్పిస్తున్నట్లు కోర్సు కోఆర్డినేటర్ ఆచార్య అలువాల రవి తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న ఎన్ఐటి , సెంట్రల్ యూనివర్సిటీ అధ్యాపకులు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. స్థానికంగా పది మందికి , రాష్ట్ర వ్యాప్తంగా మందికి , దేశవ్యాప్తంగా మరో 10 కలిపి మొత్తం 30 మందికి శిక్షణ ఇవ్వనున్నారు. నవంబర్ 21 లోగా ఉచితంగా https://wp.me/p4oUUY-hH లింక్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. శిక్షణ తరగతుల్లో పరిశోధన ప్రాథమిక అంశాలు, విశ్లేషణ పద్ధతులు, తదితర 17 అంశాలపై శిక్షణలు నిర్వహించనున్నట్లు తెలిపారు. శిక్షణలకు సహ సంచాలకులుగా డా మిరియాల రమేష్, పాట్రన్‌గా ఆచార్య బి.సరిత, డాక్టర్ మారం వెంకటరమణారెడ్డి వ్యవహరిస్తారన్నారు.

అయోడిన్‌లోప రుగ్మతలను నివారిద్దాం

నవతెలంగాణ-తిరుమలగిరి

అయోడిన్ లోప రుగ్మతలను నివారిద్దామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి హర్షవర్ధన్ అన్నారు. ప్రపంచ అయోడిన్‌లోప రుగ్మతల దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ఆదర్శ పాఠశాల (అనంతారం)లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి హర్షవర్ధన్ మాట్లాడుతూ మానసిక శారీరక ఆరోగ్యం సరైన పెరుగుదల చురుకుదనం ఉత్సాహం జ్ఞాపకశక్తి కలిగి ఉండడం సంగ్రహణ శక్తి పెరగడం వంటి అనేక రకాల ప్రయోజనాలు ఒక అయోడైజ్డ్ ఉప్పులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ విమల, ఆరోగ్య కేంద్ర సిబ్బంది కలమ్మ, బేబీ, రాధిక పాల్గొన్నారు.

కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించిన ఆర్డీవో

నవతెలంగాణ వార్తకు స్పందన

నవతెలంగాణ-కోదాడరూరల్

ఈ నెల 18న నవతెలంగాణ పత్రికలో ప్రభుత్వ భూములను కాపాడేదెవరు ? అనే శీర్షికతో ప్రచురించిన వార్తకు అధికారులు స్పందించారు. మంగళవారం ఆర్డీవో సూర్యనారాయణ, అనంతగిరి ఎమ్మార్వో హిమబిందు రెవెన్యూ సిబ్బందితో కలిసి కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అనంతగిరి మండలం ఖానాపురం ఆవాస గ్రామం అజ్మీర తండాలో ఉన్న ప్రభుత్వ భూమి రెండు ఎకరాలను సర్వేయర్ తోటి సర్వే చేపించి స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ స్థలం చుట్టూ బౌండరీస్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వారి వెంట రెవెన్యూ సిబ్బంది రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

దండు మైసమ్మ ఆలయం హుండీ లెక్కింపు

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

మండలంలోని నెమ్మికల్ గ్రామంలో ఉన్న దండు మైసమ్మ ఆలయం హుండీని నల్గొండ ఎండో మెంట్ ఇన్స్పెక్టర్ సుమతి ఆధ్వర్యంలో మంగళవారం లెక్కించారు. 66 రోజులకి గాను 4, 17099 రూపాయలు వచ్చాయని ఆలయ ఈ ఓ కుశలయ్య తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ అసిస్టెంట్ శంకర్ జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, సీత ,రికార్డు అసిస్టెంట్ శ్రీనివాస్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి నుండి వెళ్లగొట్టిన తల్లిని.. వృద్ధాశ్రమంలో చేర్పించిన సబ్ కలెక్టర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

కన్న కొడుకులకు ఆ తల్లి భారమైంది వృద్ధాప్యంలో అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న ఆమెను ఆదరించాల్సింది పోయి ఇంట్లో నుండి గెంటి వేసిన అమానవీయ సంఘటన జరిగింది. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామానికి చెందిన సొడోజు లక్ష్మమ్మకు ఇద్దరు ఎల్కుమారులు నరసింహాచారి, వినోద్ చారిలు ఎలక్ట్రీషియన్ గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల లక్ష్మమ్మ అనారోగ్యానికి గురికావడంతో ఆసుపత్రిలో ఎల్పేర్పించిన కుమారులు ఆమె పేరు మీద ఉన్న భూమిని తనఖా బెట్టి డబ్బులు తెచ్చుకున్నారు. వాటర్ బాటిల్ నుండి లెక్క కట్టి ఆమె డబ్బులను వాడుకున్నారు. గత కొంతకాలం నుండి తిండి పెట్టకపోగా వేధింపులకు గురి చేస్తున్నారు. అంతేగాక ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చిన తల్లి లక్ష్మమ్మని సాకలేమని భార్యల చేత ఇంటి నుండి వెళ్లగొట్టారు. దిక్కుతోచని స్థితిలో మంగళవారం లక్ష్మమ్మ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ ను ఎల్‌ఆశ్రయించింది. తన కొడుకులు తన ఆలన పాలన చూడకపోగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది తన కుమారులపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయవలసిందిగా కోరింది. దీంతో స్పందించిన సబ్ కలెక్టర్ ఆమెను తాత్కాలికంగా మిర్యాలగూడ మండలం అవంతీపురం వృద్ధాశ్రమంలో ఉండమన్నారు. కొడుకులను పిలిచి మాట్లాడుతానని, న్యాయం చేస్తానని చెప్పారని ఆమె తెలిపారు.

చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధే తన లక్ష్యమని మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు తెలిపారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని 14వ వార్డులోని శ్రీశ్రీశ్రీ సూరమాంబ కంఠమహేశ్వరస్వామి దేవాలయం చుట్టూ ఏర్పాటుచేసిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల్లోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయించేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్న చైర్మెన్ వెన్‌రెడ్డి రాజుకు గౌడ సంఘం అధ్యక్షులు చింతకింది అంజయ్యగౌడ్, గౌడసంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్లు సందగల్ల విజయసతీశ్‌గౌడ్, కొయ్యడ సైదులుగౌడ్, ఎమ్‌డి.బాబాషరీఫ్, గౌడ సంఘం నాయకులు చెవగోని వెంకటేశ్‌గౌడ్, ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, తొర్పునూరి వెంకటేశ్‌గౌడ్, ఉష్కాగుల రమేశ్‌గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ, ఉడుగు మల్లేశ్, ఇస్తారి, తొర్పునూరి బాబు, శ్రీనివాస్, ఉష్కాగుల శ్రీశైలం, వర్కాల పాండు, రవి, అశోక్, నాగరాజు, సైదులు పాల్గొన్నారు.

పెంచిన ధరలను తగ్గించాలని ధర్నా

నవతెలంగాణ-మునగాల

పెంచిన నిత్యావసర వస్తువుల ధర లను వెంటనే తగ్గించాలని కోరుతూ మంగళవారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనంత విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర వస్తువులు ధరలను పెంచాయని విమర్శించారు. ఇబ్బడి ముబ్బడిగా ధరలను పెంచి ప్రజలపై భారాలు మోపిందని ఆరోపించారు. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను అమలు చేయకుండా రైతులకు మొండి చెయ్యి చూపిందని దుయ్యబట్టారు. ఇప్పటి కైనా ప్రభుత్వాలు ఎన్నికల సమ యంలో ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బు రి శ్రీరాములు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకట రెడ్డి, పా ర్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యు లు బచ్చలకూర స్వరాజ్యం, కమి టీ సభ్యులు దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి, కృష్ణారెడ్డి,సతీష్, జానయ్య, డివై ఎఫ్ఐ మండల కార్యదర్శి వినోద్ ,పేరేలి వెంకన్న,వెంకన్న,పాల్గొన్నా రు.

ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

తహసీల్దార్ శ్రీనివాసరావు

నవతెలంగాణ-నూతనకల్

ధాన్యం కొనుగోలును ప్రారంభించి వేగవంతం చేయాలని తహసీల్దార్ శ్రీనివాసరావు అన్నారు ,మంగళవారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యపు కొనుగోలు కేంద్రం ను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించి కొనుగోలు నిబంధనలు పాటిస్తూ త్వరితగతిన కాంటాలు వేయాలని అన్నారు. వర్షాకాలపు సీజన్లో ధాన్యం తడిసి రైతులు నష్టపోయే ప్రమాదం ఉన్నది కాబట్టి గమనించి కొనుగోలు వేగతనం చేయాలని సూచించారు,,వారి వెంట ఎంపీడీవో సునీత ఏపిఎం రమణ కాంత్ సీఈవో సోంపేట వెంకన్న కొనుగోలు కేంద్ర సిబ్బంది రైతులు తదితరులు ఉన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణా టీకాలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

గాలికుంటు వ్యాధి నివారణకు మండలంలోని చెట్ల ముకుందాపురం గ్రామంలో మండల పశు వైద్యాధికారి వెంకన్న ఆధ్వర్యంలో పశువులకు మంగళవారం టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో పశువులకు గాలికుంటు వ్యాధి సోకే అవకాశం ఉండటంతో ప్రభుత్వం ఆ వ్యాధి నివారణకు వ్యాధి నిరోధక టీకాలు మండలంలోని ప్రతి గ్రామంలో వేయడం జరుగుతుందని అన్నారు. మండల వ్యాప్తంగా కొనసాగేలా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని, పశువులలో వచ్చే వ్యాధుల శాశ్వత నివారణకు టీకాలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమాన్ని రైతు సోదరులు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో 25 పశువులకు 110 గేదలకు వైద్య పరీక్షలు చేసి టీకాలు వేయటం జరిగినదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రలు నగేష్, మహమ్మద్ అలీ, రైతులు పాల్గొన్నారు.

మహా రుద్రాభిషేకానికి ఎస్పీకి ఆహ్వానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఎన్ఎస్పి పాఠశాల ఆవరణలో ఈనెల 27వ తేదీన నిర్వహించనున్న మహా రుద్రాభిషేకం ఆహ్వాన పత్రికను ఎస్పీ సన్ ప్రీత్ సింగ్‌కు మంగళవారం ఆహ్వాన కమిటీ సూర్యాపేటలోని ఆయన కార్యాలయంలో అందజేశారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాపితంగా పలు దేవాలయాల చైర్మన్ లకు రాజకీయ ప్రముఖులకు మరియు ముఖ్యులకు అధికారులకు ఈ ఆహ్వాన పత్రికలు అందజేశారు మహా రుద్రాభిషేకం కార్యక్రమం విజయవంతం కి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గజ్జి ప్రభాకర్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి నరసింహారావు నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు ఎడ్ల విజయ్ కీతా మల్లికార్జున్ కన్నే గుండ్ల అశోక్ గుండా శ్రీనివాస్ నారాయణరావు పాల్గొన్నారు.

నాణ్యమైన మందులనే అమ్మాలి

నవతెలంగాణ-మునగాల

రైతులకు నాణ్యమైన ఎరువులను క్రిమిసంహారక మందులనే విక్రయించాలని కోదాడ వ్యవసాయ సంచాలకులు డి.ఎల్లయ్య అన్నారు. మంగళవారం మండలంలోని వివిధ ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. రిజిస్టర్లను సరిగా నమోదు చేయాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. రాజు, డీలర్లు పాల్గొన్నారు.

చెవిటి వెంకన్నకు సముచిత స్థానం కల్పించాలి

నవతెలంగాణ-మద్దిరాల

పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి ప్రాణం కంటే పార్టీ ముఖ్యమని భావించి కష్టపడుతున్న చెవిటి వెంకన్న యాదవ్ కు రాష్ట్ర ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ గౌడ్‌ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోమవారం తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రైతు కమిటీలో చెవిటి వెంకన్న యాదవ్ కేవలం కమిటీ సభ్యులుగా నియమించడం పార్టీ శ్రేణులకు నిరుత్సానికి గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాచ్చిపాల వెంకన్న యాదవ్,మండల నాయకులు తాళ్లపల్లి సురేష్, పాక అమృత మల్లు, రేసు విజయ్, త్రాళ్లపల్లి కంట్లం , సోడం శ్రీనివాస్,శ్యామ్ రెడ్డి, దగ్గుల మల్లయ్య యాదవ్,కోడి శ్రీశైలం యాదవ్,పోన్నం వెంకన్న గౌడ్,మద్దెల బిక్షపతి, రామ్మూర్తి కార్తీక్, చెన్నా నాయక్, కూజ ఎల్లేష్ రవి, తదితరులు పాల్గొన్నారు.

పత్తి పంటలను పరిశీలించిన -జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్‌కుమార్

నవతెలంగాణ-చండూరు

మండలంలోని చామలపల్లి గ్రామంలో మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్‌కుమార్ పత్తి పంటలను పరిశీలించారు. పత్తి పంటలో సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు. ఈసారి మండలంలో పత్తి సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రారంభం కానుందని, రైతులు తొందరపడి దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోవద్దన్నారు. సీసీఐ నియమాలు పాటించి తేమ లేకుండా ఆరబెట్టుకొని తీసుకెళ్లాలని సూచించారు.మండలంలో సన్న దొడ్డు రకాల వడ్లకు వేర్వేరుగా కొనుగోలు సెంటర్లను ఏర్పాటుచేశామన్నారు.రైతులు తమ ధాన్యాన్ని సెంటర్స్‌లో అమ్ముకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రేవతి,ఏఈఓ శోభారాణి రైతులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో రైతు మృతి

నవతెలంగాణ నల్లగొండ కలెక్టరేట్

విద్యుద్ఘాతంతో ఓ రైతు మృతి చెందిన ఘటన నల్లగొండ మండలంలోని ముషంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మలిగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి(40) వ్యవసాయ పనుల నిమిత్తం ఇటీవల కాలంలో బోరు వేసి దానికి సంబందించిన కరెంటు వైర్లు నెలపై పర్చి ఉంచారు. ఈక్రమంలో ట్రాక్టర్ దున్నే క్రమంలో నెలపై ఉన్న విద్యుత్ వైర్లను అటుఇటు మార్చేవారు. మంగళవారం ఉదయం శ్రీనివాస్ రెడ్డి తన వ్యవసాయ భూమిలో ట్రాక్టర్ సహాయంతో అచ్చు కడుతుండగా తేలి ఉన్న పొలం నుండి వెళ్ళిన సర్విస్ వైరు ట్రాక్టర్ బ్లేడ్‌కు తగిలి వుంది. మృతుడు మలిగి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఇనుప ట్రాక్టర్ బ్లేడ్‌ను ట్రాక్టర్‌కు తగిలించే క్రమంలో ప్రమాదవస్తు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెదాడు. ఉదయం పొలానికి వెళ్లిన శ్రీనివాస్ రెడ్డి మద్యాహ్నం వరకు తిరిగి రాలేదు. ఫోన్ కూడా ఎత్తలేదు. మృతుని భార్య సోదరి కుమారుడిని చూసిరమ్మని చెప్పింది. అతడు బావి వద్దకు రాగానే మృతి చెందిన శ్రీనివాస్ రెడ్డి కిందపడిపోయి ఉన్నాడు. ఇదే విషయాన్ని కుటుంబ సభ్యులకు చెప్పారు. మృతుడి తండ్రి చెన్నారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ డి. సైదాబాబు తెలిపారు.

మున్సిపల్ కార్మికులను ఆత్మీయంగా పలకరించిన దైద రవీందర్

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక రహదారి బంగ్లాలో ఉన్న మున్సిపల్ కార్మికులను మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే దైద సుందరయ్య ఫౌండేషన్ చైర్మెన్‌దైద రవీందర్ ఆత్మీయంగా పలకరించారు. వారిని యోగక్షేమాలు అడుగుతూ అందరూ కలిసి టీ తాగుతూ వారి సాధకబాధలు విని వారితో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికి మంచి చేయాలనే కమిట్మెంట్‌తో పనిచేస్తున్నానని చెప్పారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

మహా సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-నకిరేకల్

దేశం,రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ప్రజల జీవితాలను అంధకారంలోకి నెట్టి, ప్రజాసేవ చేయాల్సిన రాజకీయ నాయకులు వారి సేవలకే పరిమితమై వుంటున్నారని ధర్మ సమాజ్ పార్టీ నకిరేకల్ నియోజక వర్గ ఇన్‌చార్జి యాతాకుల వెంకన్న అన్నారు.నవంబర్ 3న హైదరాబాద్‌లో జరగబోయే ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తల సమ్మేళనం విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం పట్టణ కేంద్రంలో కరపత్రాలను విడుదలచేశారు.ఈ కార్యక్రమంలో రమేష్, సాయి , సైదులు, వెంకన్న, జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయిలో సంక్షేమ పథకాల అమలుపై అవగాహన

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలపై క్షేత్ర స్థాయిలో అవగాహన కోసం ఢిల్లీ నుండి వచ్చిన ఆలిండియా సర్వీసెస్ శిక్షణ పాలనాధికారులు మంగళవారం మండలంలోని రంగారెడ్డి గూడెం గ్రామ పరిధిలో స్థానిక అధికారులతో కలిసి పర్యటించి వివిధశాఖలలో క్షేత్రస్థాయిలో అమలవుతున్న సంక్షేమ పథకాల తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ బృందంలో స్థానిక అధికారులు ఎంపీడీఓ చంద్రమౌళి,ఏపీఓ శ్రీనివాస్, శిక్షణా అధికారులు పాయల్ మీనా, రేష్మీ, అభిషేక్ రంజన్,కునాల్‌గురురాని, అషుతోష్ సాటి తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో ఎద్దు మృతి

నవతెలంగాణ-శాలిగౌరారం

విద్యుద్ఘాతంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మంగళవారం శాలిగౌరారం మండలం భైరవునిబండలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. భైరవునిబండ గ్రామానికి చెందిన పులిగిళ్ల కాశయ్యకు చెందిన ఎద్దు గ్రామశివారులో మేత మేస్తుండగా తెగిపోయిన విద్యుత్ తీగలు తగిలి అక్క డికక్కడే మరణించింది.చనిపోయిన ఎద్దు విలువ దాదాపు రూ.60 వేల వరకు ఉంటుందని భాధితుడు కాశయ్య తెలిపారు. విద్యుత్ అధికారులు స్పందించి వెంటనే ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు.

నాణ్యమైన ధాన్యం తెచ్చి మద్దతుధర పొందాలి

నవతెలంగాణ-వేములపల్లి

నాణ్యమైన ధాన్యాన్ని తెచ్చి మద్దతు ధర పొందాలని పిఎసిఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంట కోత సమయంలో జాగ్రత్తలు పాటించి తాలుపొట్టు రాకుండా చూడాలన్నారు. తేమశాతం 17 ఉండేలా చూడాలన్నారు. అదేవిధంగా యూరియా, కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆధార్ కార్డు, పాస్బుక్కు తీసుకొని రావాలన్నారు.

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు నిర్ణయించాలి

నవతెలంగాణ-చిట్యాల

మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ వివిధ రకాల కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి,అమలు చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల లో మంగళవారం మున్సిపల్ కార్మికులతో కలిసి చిట్యాల మున్సిపల్ కమిషనర్ వీరేంద్ర ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు రోజుకు ఎనిమిది గంటల పని దినాలను అమలు చేయాలని, ప్రతి నెల 5వ తేదీ లోపు వారి వేతనాలు చెల్లించాలని కోరారు. వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికుల చదువు మరియు వృత్తి నైపుణ్యాన్ని గుర్తించి, జవాన్లుగా ,డ్రైవర్లుగా ,శానిటరీ ఇన్స్పెక్టర్లుగా, కంప్యూటర్ ఆపరేటర్స్‌గా ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ కార్మికులకు ప్రతి ఆదివారం, జాతీయ, రాష్ట్ర పండుగల దినాల సందర్భంగా వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని కోరారు.కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25న సిఐటీయు ఆధ్వర్యంలో జరిపే చలో సిడి ఎంఏ హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు జడల నర్సింహా ,పాల లక్ష్మయ్య,బాకీ అండాలు, పాల యమున, వరలక్ష్మి, రుద్రారపు నర్సింహా,మీసాల కిషన్,జిట్ట నరేష్,దుర్గేష్,నల్ల శంకర్,బోడ అలివేలు, లక్ష్మి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సంక్షోభంలోనూ అందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

నవతెలంగాణ-దేవరకొండ

రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ, డిండి, కొండమల్లె పల్లి, నెరేడుగొమ్ము మండలాలలో 116 మంది లబ్దిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి, సాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందన్నారు. నిరుపేదలు ఆసుపత్రిలో ఆపద సమయంలో ఖర్చుపెట్టిన సొమ్మును సీఎం సహాయ నిధి ద్వారా ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు.అనంతరం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన 224 మందికి 52 లక్షల రూపాయల విలువ గల చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీరాములు, తాసిల్దార్లు సంతోష్ కిరణ్, శ్రీరాములు, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ,దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి, పున్న వెనకటేశ్వర్లు, జాని యాదవ్,ముత్యాల సర్వయ్యా, యునూస్, శ్రీధర్ రెడ్డి, బద్య నాయక్, వేమాన్ రెడ్డి, డాక్టర్ వెణుధర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, శిరంధాస్ కృష్ణయ్య, మల్లా రెడ్డి, జీవన్ రెడ్డి, మహాలక్ష్మయ్య మంజుల మోతిలాల్ నాయక్ కోర్ర రాంసింగ్ నాయక్, సాయి రాథోడ్, బాబు రామ్ నాయక్, సుభాష్ నాయక్, వైఎస్ కరుణాకర్, సాదిక్, సైదులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉత్పత్తిలో లక్ష్యాన్ని చేరుకున్న సాగర్

- ఏడాది టార్గెట్‌ను మూడు నెలల్లో సాధించిన జెన్కో

నవతెలంగాణ-నాగార్జునసాగర్

జల విద్యుత్ ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్ర జెన్కో నాగార్జునసాగర్ విభాగానికి ఇచ్చిన లక్ష్యాన్ని మూడు నెలలలోపే సాధించామని నాగార్జున సాగర్ జెన్కో చీఫ్ ఇంజనీర్ మంగేష్ కుమార్ నాయక్ తెలిపారు. మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర జెన్కో నాగార్జునసాగర్‌లో 1400 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తిని చేపట్టాలని లక్ష్యంగా ఇచ్చిందని ఈ సంవత్సరం సాగర్ జలాశయానికి పుష్కలంగా నీరు రావడంతో మూడు నెలల లోపే తమకు ఇచ్చిన 1400 మిలియన్ యూనిట్ల లక్ష్యాన్ని విద్యుత్ ఉత్పత్తిని సాధించామని తెలిపారు. మార్చి 2024 నుండి ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన సాగర్ జలాశయానికి నీటి రాక మొదలైన తర్వాత జూలై 29 నుండి ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో ఉత్పత్తిని ప్రారంభించామన్నారు. కాగా అక్టోబర్ 22 సాయంత్రానికి1400 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకున్నామని తెలిపారు. జెన్కో ఇంజనీర్లు, వివిధ విభాగాల సిబ్బంది సమిష్టి కృషితోనే ఈ లక్ష్యాన్ని సాధించామని ఆయన అన్నారు. కాగా గత కొంతకాలంగా మరమ్మత్తులకు గురైన ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలోని రెండవ యూనిట్ ను జపాన్ సాంకేతిక నిపుణులను పిలిపించి మరమత్తులు చేపట్టామని త్వరలోనే పూర్తిస్థాయిలో ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో 8 యూనిట్ల ద్వారా ఉత్పత్తి చేపడతామని తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలి

నవతెలంగాణ-కట్టంగూర్

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం మండలంలోని పరడ, నారెగూడెం, ఈదులూరు, మునుకుంట్ల, కల్మెర, ముత్యాలమ్మగ ూడెం, ఎరసానిగూడెం, బొల్లేపల్లి గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు.రైతులు దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దన్నారు. దొడ్డు రకం ఏగ్రేడుకు రూ.2320, సన్నరకానికి రూ.2800 ప్రభుత్వం మద్దతుధర నిర్ణయించందని. తెలిపారు.కేంద్రాల్లో రైతులకు సరిపడా మౌలిక వసతులు కల్పించాలని సంఘబంధం సభ్యులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీడీఓ జ్ఞాన ప్రకాశ్‌రావు, మాజీ జెడ్పీటీసీలు సుంకరబోయిన నర్సింహ, మాద యాదగిరి, మాజీ ఎంపీపీ కొండ లింగస్వామి, కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, పెద్ది యాదగిరి, రెడ్డిపల్లిసాగర్, పుట్టనర్సింహాండ్డి, వ్లవల్లపు శ్రీనివాసరెడ్డి ,ఏపీఎం సైదులు, అయితగోని నారాయణ, మల్లేష్, చింత వెంకటనర్సయ్య, గడుసు సుధీర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సుంకరబోయిన వెంకన్న, ఎం.శ్రీను, మిర్యాల యాదగిరి, సీసీ శంకర్, వెంకన్న, సంఘ బంధం సభ్యులు ఉన్నారు.

ప్రభుత్వాలు మారినా.. విద్యార్థుల తలరాతలు మారలే

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రభుత్వాలు మారినా విద్యార్థుల తలరాతలు మాత్రం మారడం లేదని.. వారి బాదాలు తీరడం లేదని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అయితగోని జనార్దన్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని కోరుతూ మంగళవారం బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జిల్లా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం కలెక్టరేట్‌ను ముట్టడించారు. విద్యార్థి సంఘ నాయకులు కలెక్టరేట్‌లోకి చొచ్చుకుపోయే ప్రయత్నం చేయగా పోలీసులు వారిని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.ఈ కార్యక్రమంలో బీసీసంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పోలగోని వెంకటేష్‌గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాజ్యాధికార సమితి జిల్లాఅధ్యక్షుడు కర్నాటి యాదగిరి, బీసీ విద్యార్థిసంఘం రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యయాదవ్, జక్క నాగేశ్వరరావు విద్యార్థిసంఘం నాయకులు పొగాకురవికుమార్,బచ్చనబోయిన సాయికుమార్‌యాదవ్, చింతలవిజయకుమార్, బచ్చనబోయిన రాజుయాదవ్, తరుణ్ కుమార్‌యాదవ్, మహేష్, మణికంఠ, స్వామి, శ్రీకాంత్, మహేందర్, అనికుమార్, ఫణికుమార్ గణేష్, పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని కొంపల్లి గ్రామంలో ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కొంపెల్లి మాజీ సర్పంచ్ జాల వెంకన్నయాదవ్ ,రైతు ఉత్పత్తి దారుల సంఘం చైర్మెన్ మక్కెన అప్పారావు కోరారు.మంగళవారం ఆ గ్రామంలోని శివాలయం వద్ద ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించారు.కొనుగోలుకేంద్రం ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి, డీసీసీబీ చైర్మెన్ కుంభంశ్రీనివాస్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి స్వామి, వ్యవసాయ విస్తరణ అధికారి యాదగిరి, మునుగోడు రైతు ఉత్పత్తిదారుల సంఘం సీఈఓ సోమనబోయిన లక్ష్మణ్, బోర్డు మెంబర్స్ టేకు మెట్ల శ్రీరాములు, రైతులు దాము యాదయ్య ఎడ్ల రామలింగయ్య, జీడిమెట్ల రామలింగయ్య, నెల్లికంటి శంకరయ్య, మోగుదాల శివయ్య , రావుల రమేష్, నూర్ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఆంక్షలు లేకుండా పత్తి కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-దేవరకొండ

సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో ఆంక్షలు లేకుండా పత్తి కొనుగోల చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని పళ్ళ పర్వత్ రెడ్డి భవనంలో జరిగిన ప్రజా సంఘాల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పత్తి రైతులు వర్షాల కారణంగా పూర్తిగా పంటలు నష్టపోయిన నేపథ్యంలో తేమ శాతం పేరుతో సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందులకు గురి చేయ వద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాను ఇచ్చిన మాట ప్రకారం వానాకాలం,ఎసంగి రెండు పంటలకు ఆలస్యమైననూ రూ .15 వేలు పెట్టుబడి సాయంగా అందించి రైతుల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధిని చాటాలని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనోద్దీన్,సీపీఐ జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి, శ్రీరామదాసు కనకాచారి, బొల్లె శైలేష్,నూనె రామస్వామి, నూనె వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వల్లమల ఆంజనేయులు, ఎనమల్ల నవీన్, కిన్నెర భారీములు తదితరులు పాల్గొన్నారు.

మా గ్రామాన్ని మేమే తీర్చిదిద్దుకుంటాం



నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం మండలం పిల్లిగుండ్లతండాలో బెల్ట్ షాపులు మూడు పువ్వులు ఆరు కాయలుగా జోరుగా కొనసాగుతుంది. మంగళవారం గ్రామసభ ఏర్పాటు చేసుకుని తండాలో ఎవరైనా మద్యం అమ్మితే రూ.25 వేల జరిమానా విధిస్తామని తీర్మానం చేశారు.తండాలో మద్యం అమ్మినట్టు సమాచారం ఇచ్చిన వారికి గ్రామపంచాయతీ తరుపున బహుమతి అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధీరవత్ శ్రీనివాస్‌నాయక్,మున్యానాయక్, వెంకటేష్, నరేందర్‌నాయక్, సంతోష్, దేవేందర్, నర్సింహ, సుధాకర్, మోతి, కిషన్, మౌనిక, గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలంగాణ సాహితీ దశాబ్దిఉత్సవాలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మోత్కూర్

తెలంగాణ సాహితి ఉమ్మడి నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాహితి దశాబ్ది ఉత్సవాల సందర్భంగా డిగ్రీ ,పీజీ విద్యార్థులకు కవితల పోటీల కరపత్రాన్ని,మోత్కూరు జెడ్పీహెచ్ఎస్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి కోరారు.ఉత్సవాలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆయన మంగళవారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహితీ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్ మాట్లాడుతూ తెలంగాణ సాహితి దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించే కవితల పోటీలలో ప్రభుత్వ ప్రవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలలో చదివే విద్యార్థులు కవితల పోటీలలో పాల్గొనాలన్నారు.కవితలను తేది . ఈ నేల 25 నాటికి వాట్సాప్ లేదా మీ ద్వారా పంపించాలని, విజేతలకు ప్రథమ ద్వితీయ తృతీయ కన్సోలేషన్ బహుమతులు అందజేయపడతాయన్నారు.నవంబర్ మూడవ తేదీన ముగింపు సమావేశంలో కవి సమ్మేళనం నిర్వహించబడుతుందన్నారు.ప్రముఖ సాహితీవేత్తల ప్రసంగాలుంటాయని తెలిపారు.ఉమ్మడి జిల్లాలోని ముగ్గురు సాహితీవేత్తలకు సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు. వివరాలకు సెల్ నెంబర్ 9848228004 కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు ప్రజాభారతి సాహితీ సంస్థ అధ్యక్షులు డి. అరవింద రాయుడు, శ్రీ సంతోష్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సిహెచ్ సత్యం గౌడ్, అధ్యాపక బృందం రాజు, యాక స్వామి, ప్రజా భారతి సాహితీసంస్థ గౌరవ సలహాదారులు శ్రీమతి మర్రి జయశ్రీ, తెలంగాణ సాహితీ జిల్లా కోశాధికారి టి.ఉప్పలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు గోపికృష్ణ, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటాచారి పాల్గొన్నారు.

ప్రభుత్వం బకాయిలను వెంటనే చెల్లించాలి

- **బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్**

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈ బీసీ, మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.7,500 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముట్టడించారు.ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోది రాందేవ్ మాట్లాడుతూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు మాజీ ఎంపీ ఆర్. కృష్ణయ్య పిలుపు మేరకు వేలాది మంది విద్యార్థులతో యాదాద్రి భువనగిరి కలెక్టరేట్‌కు ర్యాలీగా వచ్చి ధర్నా నిర్వహించారు. అనంతరం ముఖ్య నాయకులతో డిప్యూటీ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.వెంటనే 2008 జీవో ప్రకారం ప్రభుత్వమే పూర్తిఫీజులను భరించాలని, ఇంటర్ చదివే విద్యార్థులకు రీయింబర్స్‌మెంట్‌ను రూ.1800 నుంచి రూ.15 వేలకు పెంచాలని కోరారు.దరఖాస్తు చేసిన ప్రతి విద్యార్థికి విదేశీ విద్య స్కాలర్‌సిప్ ఇవ్వాలని, హాస్టల్ విద్యార్థులకు మెస్‌చార్జీలు రూ.1100 నుండి రూ.3,000 కు పెంచాలని కోరారు.స్కాలర్‌షిప్‌లు రూ.5వేల నుండి రూ.20వేలకు పెంచాలని కోరారు.గురుకులాల్లో మెరుగైన వసతులు కల్పించి సొంత భవనాలు ఏర్పాటు చేయాలన్నారు.అదనంగా నియోజకవర్గానికి రెండు గురుకులాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో వట్టెం మధు ,కరుణాకర్‌రెడ్డి, ఎత్తరి చందు, భూక్యా బాలాజీనాయక్, నల్ల గుణవర్ధన్,విజ్ఞాన్, జస్వంత్, ఉపేందర్, మనసా,శంకర్, నవీన్, వాసు, శిరీష, రమాదేవి, ఉషశ్రీ పాల్గొన్నారు.



మోత్కూర్‌కు బస్ డిపో, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం మోత్కూరులో ఈ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బస్ డిపో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, స్థానిక నాయకులు మునిగాల నాగప్ప, ధబ్బేటి సురేష్ గౌడ్, మర్రి రాములు, మహబూబ్ అలీ, మర్రి కొమురయ్య, సోమయ్య, వెంకన్న, మల్లేశం, నగేష్, శ్రీకాంత్, ప్రశాంత్, నర్సయ్య ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాద బాధితునికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక సంఘంలోని బహదూర్‌పేట ఆరో వార్డుకు చెందిన సుధగాని ఎలేందర్ రోడ్డు ప్రమాదం జరిగి గాయపడగా, వార్డుకు చెందిన అంగిడి ఆంజనేయులు మంగళవారం పరామర్శించారు. రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో వి శ్రీనివాస్, సిద్దిరాజు, నర్సింహులు, రాములు, లక్ష్మణ్ కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



దక్షిణ కొరియాలో తెలంగాణ బృందం రెండో రోజు పర్యటన



నవతెలంగాణ-భువనగిరి

దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లోని హన్‌రివర్ బోర్డ్ డిప్యూటీ మేయర్ జో యంగ్ టీ , బోర్డు డైరెక్టర్లు యు యాంగ్ కీమ్, పార్క్ జీన్ యాంగ్, యన్ సేంక్ వాన్, యెరీమ్ లీతో మంగళవారం హంగాంగ్ వాటర్ మేనేజ్‌మెంట్ అధికారులతో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, కాలే యాదయ్య, ప్రకాష్‌గౌడ్ తెలంగాణ ప్రతినిధుల బృందం సమావేశమైంది.హాన్‌నది పునరజీవం ప్రాజెక్టుపై అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఈ హన్‌నదికి ఇరువైపుల బైక్‌పాత్‌ల కోసం 78కిమీ నిర్మించబడిందన్నారు.సందర్శకుల సంఖ్య రోజుకు సుమారు 1,80,000,సంవత్సరానికి 66.9 మిలియన్లు వస్తున్నారని, గణాంకాలు చెప్తున్నాయన్నారు.ఈ నది పరివాహక ప్రాంతంలో మొత్తం పునరుద్ధరణ జరిగిన ప్రాంతాలు 57.1 కిమీ సుమారు 46.9 కిమీహన్ నదీ ప్రాంతాలు పునరుజ్జీవం చేసిన తర్వాత సీయోల్ నగరం యొక్క రూపు రేఖలు మారాయన్నారు.నదికి ఇరువైపులా 40 షాపింగ్ కాంప్లెక్స్‌లు మరియు పునరాభివృద్ధితో కూడిన 50 కాంప్లెక్స్‌లు 47 కాంప్లెక్స్‌లు ఉన్నాయని తెలిపారు.గ్లోబల్ సిటీ పోటీతత్వంలో సియోల్ 7వ స్థానంలో ఉందన్నారు. ఇది హాంగాంగ్ పునరాభివృద్ధితో జరిగిందన్నారు.మూసీనది ప్రక్షాళన చేసి తీరుతామన్నారు.హైదరాబాద్ మహానగరాన్ని సీయోల్ నగరంగా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రతిపక్షాలు అసత్య ప్రచారాన్ని మానుకోవాలని హెచ్చరించారు.



కొమరం భీమ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-మోత్కూర్

నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పేద వర్గాలకు నిరంతరం శ్రమించిన బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కొమురం బీమ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.కొమరంభీం 123 వ జయంతి సందర్భంగా మోత్కూరులో ఆయన చిత్రపటానికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, స్థానిక నాయకులు మునిగాల నాగప్ప, చెరుకు ఉప్పలయ్య, ఎడ్ల సైదులు, మల్లయ్య నర్సింహ పాల్గొన్నారు.



ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

- **ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్**

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఈనెల 31 నిర్వహించనున్న ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు.మంగళవారం ఆ పార్టీ కార్యాలయంలో ఏఐటీయూసీ ఆలేరు నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం పల్లె శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న భారతదేశంలో ఆవిర్భావించిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ అని, నాటి నుండి నేటి వరకు అనేక కార్మిక చట్టాలు సాధించిన ఘనత ఏఐటీయూసీకే దక్కుతుందన్నారు.బ్రిటీష్ కాలం నాటి నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నేడుకేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 4 లేబర్‌కోడ్‌లుగా మార్చి కార్మిక వర్గంపై తీవ్రమైన దాడి చేస్తుందని విమర్శించారు.ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్ళెం కృష్ణ, యాదగిరిగుట్ట మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, సీపీఐమండల కార్యదర్శి కళ్ళేపల్లి మహేందర్, సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీనివాస్, నాయకులు కొల్లూరి మల్లేష్, దుద్దూరిరాజు, బొల్ల శ్రీనివాస్, ఇస్తారి, ఆకుల శ్రీనివాస్,చందునాయక్, సాయినాథ్, పద్మ, అండాలు, వీరమని, నర్సింహ, కుమార్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ అవగాహనా ర్యాలీ

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పురపాలక కేంద్రంలోని పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మంగళవారం పది రూపాయల నాణాల చలామణికి అవగాహనా ర్యాలీ నిర్వహించారు ప్రస్తుతము ఒక రూపాయి రెండు రూపాయలు ఐదు రూపాయల నాణాలు చలామణికి ప్రజలు ఆసక్తి చూపుతున్న పది రూపాయల నాణాల చలామణిలో ప్రజలు ఆసక్తి చూపడం లేదు.తద్వారా రిజర్వ్ బ్యాంక్ ద్వారా తయారు చేసిన పది రూపాయల నాణాలు పేరుకుపోయాయి.మండల పరిధిలోని కిరాణా దుకాణాలు, పాన్ షాపులు, ఇతర వాణిజ్య దుకాణాల వద్ద పది రూపాయల నాణెంపై అవగాహనార్యాలీ నిర్వహించారు.బ్యాంకు చైర్మెన్ తడక రమేశ్,వైస్‌చైర్మెన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు కర్నాటి బాలసుబ్రమణ్యం, ఏలే హరిశంకం, రాపోలు వేణు, సూర్యపల్లి రమేష్,గుండు కావ్య,కర్నాటి భార్గవి, ఎల్లస్వామి, నరసింహ, బిట్ల భాస్కర్, సీఈవో సీత శ్రీనివాస్, సీనియర్ మేనేజర్ రాచకొండ మధు, సిబ్బంది శ్రీనివాస్ పాల్గొన్నారు.

సబ్ రిజిస్టార్ కార్యాలయాన్ని రద్దు చేసే ఆలోచన విరమించుకోవాలి

నవతెలంగాణ-మోత్కూర్

సొంత భవనం కలిగి, ప్రజల సౌకర్యార్థం, మోత్కూర్ మున్సిపాల్టీ పరిధిలో ఉన్న, సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని, పునర్ వ్యవస్తీకరణ పేరుతో రద్దు చేయాలనే ప్రభుత్వ ఆలోచన విరమించుకోవాలని సీపీఐ(ఎం) మండలకార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూర్ ఆ పార్టీ కార్యాలయంలో, మండల కమిటీ సభ్యులతో కలిసి ఆయన మాట్లాడారు.మోత్కూర్‌లో,1989 వ సంవత్సరంలో ప్రారంభమైన సబ్ రిజిస్టార్ కార్యాలయం మోత్కూర్, గుండాల, అడ్డగూడూరు, మండలాలకు, మూడు దశబ్దాలకు పైగా, సేవలందిస్తున్న, సబ్ రిజిస్టార్ కార్యాలయాన్ని, ఆదాయం రావడం లేదనే సాకుతో, పునర్ వ్యవస్తీకరణలో భాగంగా రద్దు చేయాలనే ఆలోచన ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పసునూరి చంద్రారెడ్డి, దడిపల్లి ప్రభాకర్, పానుగుల రమేష్, కురిమేటి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

గుజ్జకు బస్సు నడిపించాలి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని గుజ్జ గ్రామానికి రద్దైన ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏర్పుల సుదర్శన్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.గతంలో గుజ్జకు నైట్‌హాల్ట్ బస్సు వచ్చేదని ఇప్పుడు మొత్తానికే బస్సు బంద్ అయ్యిందన్నారు.దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.గుజ్జ గ్రామానికి ప్రభుత్వ ప్రైవేటు ఎట్లాంటి రవాణా సౌకర్యం లేకపోవడంతో అవసరాల కోసం ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సివస్తే కాలినడకన వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.కొత్త వారు రావాలన్నా పోవాలన్న గ్రామస్తులను తిట్టుకుంటున్నారన్నారు. గతంలో నడిపిన విధంగా నల్లగొండ నుంచి హైదరాబాదుకు హైదరాబాద్ నుంచి నల్లగొండ బస్సులు నడపాలని రాష్ట్ర ఆర్టీసీ చైర్మెన్ సజ్జనార్, ఆర్టీసీ ఆర్ఎం,మేనేజర్‌ను వేడుకున్నారు.